

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 8, డిసెంబర్ 2024 16 పేజీలు


## ప్రతిభను గుర్తించేందుకే క్రీడా పోటీలు




2లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

## మెగా టెక్స్ టైల్ పార్కు భూ నిర్వాసితులకు

# ఇందిరమ్మ ఇండ్లు

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు కొరకు తమ అమూల్యమైన భూమిను చేసిన 863 మంది భూ నిర్వాసితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాట్లు అందించడంతోపాటు ఇందిరమ్మ ఇళ్ళను కూడా మంజూరు చేశారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేటలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన శాఖ ఆధ్వర్యంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, 863 ఆర్ఎన్ఆర్ ప్లాట్లు కలిగిన లేఅవుట్ ను, 58 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే వెటర్నరీ హాస్పిటల్ నిర్మాణ పనులకు...



2 లో..

10 కోట్ల రూపాయల వ్యయంతో ఎమ్మెస్సీ మీ పార్క్ (మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్) లో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి పనులకు, పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో సంగేమ్ మండలం లోహిత నుండి గోపనపల్లి గ్రామం వరకు 4 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసిత లబ్ధిదారులకు పట్టాలు అందించి, పారదర్శకంగా డ్రా పద్దతిలో లే అవుట్ ప్లాట్ల కేటాయింపు నిర్వహణను ప్రారంభించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావుల రాజేశ్వరరావు, టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీడిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి

# మర్డర్ మిస్టరీ



2లో

### నిందితున్ని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్ కు తరలింపు

### మట్టెవాడ పోలీసులను అభినందించిన సి.పి ఎసిపి

వరంగల్ క్రైం, ప్రభాతవార్త : సమాజం పట్ల బాధ్యతతో ఉండాల్సిన ఓ యూట్యూబర్ డబ్బు మాయలో పడి క్షణికావేశంలో అత్యంత దారుణానికి ఒడిగట్టాడు. డబ్బుల కోసం ఓ నిండు ప్రాణాన్నే తీశాడు. విశ్రాంత ఉద్యోగిని మచ్చిక చేసుకోని మద్యం తాగించి దారుణంగా హత్య చేశాడు. ఆపై అతడి దగ్గర ఉన్న డబ్బు, బంగారాన్ని తీసుకోని పరారీ అయ్యాడు. యావత్ రాష్ట్రాన్ని కుదిపేసిన ఈ హత్య కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ముమ్మరం చేసి ఎట్టకేలకు వరంగల్ మట్టెవాడ పోలీసులు నిందితున్ని శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను శనివారం పోలీసులు వెల్లడించారు.

## ఎలర్జీ మందు తాగి

# విద్యార్థి ఆత్మహత్యాయత్నం



2 లో..



- సీనియర్ విద్యార్థుల వేధింపులే కారణం..?
- ఆశ్రమోన్నత పాఠశాలలో సంఘటన
- విచారణ చేపట్టిన అధికారులు
- మానుకోట ఏరియా ఆసుపత్రిలో చికిత్స
- చర్యలు తీసుకోవాలంటూ సంఘాల నాయకుల డిమాండ్

## సిసిఐ

# కేంద్రాల్లో దోపిడి



2లో..

- రైతుల పేరుతో దళారుల చేతివాటం
- ఈ తంతుకు జిన్నింగ్ మిల్లులే అడ్డా
- జిల్లాలు దాటి కేసముద్రంకు పత్తి
- దళారులు, మిల్లర్లు, సిసిఐ అధికారులు కుమ్మక్కు
- జిల్లా వ్యాప్తంగా రూ. కోట్లల్లో దోపిడి

## జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేయాలి



- రాజీ మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు
- పోలీసు అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

16 లో..

## మెగా టెక్స్ టైల్ పార్కు భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు...

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు కొరకు తమ అమూల్యమైన భూమిను చేసిన 863 మంది భూ నిర్వాసితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాట్లు అందించడంతోపాటు ఇందిరమ్మ ఇళ్ళను కూడా మంజూరు చేశారన్నారు. నిబంధనల మేరకు 50 గజాలు కేటాయించబడిన నిర్వాసితులకు కనీసం 74 చదరపు గజాలు లేదా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రకారం అవసరమైన స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద వల్ల ముంపునకు గురికాకుండా డ్రైన్లు , రిటైనింగ్ వాల్స్ నిర్మించుటకు ముఖ్యమంత్రి ఇటీవల నిధులు మంజూరు చేశారని ఆయా పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. టెక్స్టైల్ పార్కులో పూర్తిస్థాయిలో ప్రకృతి పరంగా అల్లాదకరంగా ఉండేలా పచ్చదనం పెంచుటకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, ఉచిత బస్సు ద్వారా 120 కోట్ల మంది మహిళలకు జీరో టికెట్ అందించామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర సన్నాలకు క్వింటాలకు 500 రూపాయలు అందిస్తున్నామన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. కాకతీయ మెఘా టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధిపై సిఎం ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబు దారిగా పని చేస్తున్నామని తెలిపారు.80 శాతం మందికి ఉచిత కరెంటు అందిస్తున్నామన్నారు గాడి తప్పిన ఆర్థికవ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలిపారు.ఇచ్చిన ప్రతిహామీ అమలు చేస్తాం.. వెనుకాడమని చెప్పారు. విద్య వైద్యం నీడ అందించాలన్నదే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు కాస్మెటిక్ డైట్, చార్జీలు పెంచామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యా అందించుటకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటుచేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. పరకాల అసెంబ్లీ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్న శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అభినందించారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ఏర్పడిన సంవత్సరం కాలంలోనే ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మామునూరు ఎయిర్పోర్ట్, మెగా టెక్స్టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటుకు అడుగులు పడ్డాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల వరంగల్ జిల్లా పర్యటనలో వరంగల్ సమగ్ర అభివృద్ధికి 5000 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. టెక్స్టైల్ పార్కుల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నుండి పీఎం మిత్ర పథకం క్రింద రావలసిన నిధులను, ఎన్నో ఏళ్ల కెళ్ళి ఆగిపోయిన బ్యాక్ వర్డ్ రీజియన్ ఫండ్ 450 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి తరచుగా సంప్రదింపు నిర్వహించి మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిధులు రాబట్టుటకు కృషి చేస్తామన్నారు. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు లే వుడ్ ప్లాట్లు కేటాయించి భూ పట్టాలు అందించి కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్స్టైల్ పార్క్ ముంపుకు గురి కావడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోగా నిధులు కేటాయించి వెంటనే నిధులు మంజూరు చేసి వరద నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. మెగా టెక్స్టైల్ పార్కులో ఉపాధి కల్పన నిమిత్తం సంఘం గీసుకొండ ఇతర మండలాల్లోని మహిళలకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి మాస్టర్ ట్రైనర్ల ద్వారా మహిళలకు శిక్షణ కల్పించి టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పించాలని కోరారు. సంగేమ్, దామెరా లలో డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పనలో నిరుద్యోగ యువకులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 50 గజాలు సరిపోవని 75 గజాలు పెంచుటకు హామీ ఇక్కువడం జరిగిందన్నారు. వాటిని కూడా ఈరోజు డ్రా ద్వారా ఎంపిక చేస్తామని అన్నారు. టెక్స్టైల్ పార్కులో ద గీసుకొండ సంగెం మహిళా సమాఖ్య లో ఉపాధి అవకాశాలు ఉంటాయని శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా శాసనసభ్యులు అన్నారు.

## వీడిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి మర్డర్ మిస్టరీ

మొదటిపేజీ తరువాయి

### అసలేం జరిగింది

మంగళవారం తెల్లవారుజామున రంగంపేట లోని ఓ గల్లీలో రోడ్డు పై ఓ కారు అనుమానాస్పదంగా నిలిచి ఉంది. స్థానికులు వెళ్లి చూడగా.. కారులో ఓ వ్యక్తి కాళ్లు, చేతులను తాళ్లతో కట్టేసి ఉన్నాడు. నిశితంగా పరిశీలించగా.. అతడు చనిపోయినట్టు స్థానికులు గ్రహించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా రంగప్రవేశం చేసిన పోలీసులు కారును పరిశీలించి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడిని శ్రీనగర్ కాలనీకి చెందిన విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి వెలుగట్టి రాజా మోహన్ గా గుర్తించారు. ప్రాథమికంగా లభించిన ఆధారాల ప్రకారం రాజా మోహన్ హత్యగా నిర్ధారించారు. విచారణను వేగవంతం చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ, కాల్ లిస్ట్ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. రాజా మోహను డబ్బు, బంగారం కోసమే హత్య చేసినట్టు తేల్చారు. ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లికి చెందిన యూట్యూబర్ ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఘటనకు ముందు రాజా మోహన్ కు యూట్యూబర్ మద్యం తాగించి రోకలి బండతో కొట్టి చంపినట్లు వెల్లడించారు. నిందితుడు గతంలో ఓ రాజకీయ పార్టీకి చెందిన కీలక నేత దగ్గర పీఏగా పని చేశాడని తెలిపారు. డబ్బు కోసం పలువురిని బెదిరింపులు, బ్లాక్మెయిల్స్ వంటి చర్యలకు పాల్పడ్డారని పోలీసులు వివరించారు. అరెస్ట్ చేయబడిన నిందితుడి వివరాలు జక్కుల శ్రీనివాసరావు, తండ్రి పేరు లాలయ్య (లేట్), వయసు: 45 సంవత్సరములు, కులం: యాదవ, వృత్తి: ప్రధానమంత్రి యోజన స్కీమ్ లో కోఆర్డినేటర్, ప్రస్తుత నివాసం: బీ.వ్ని. 17203, రెవెన్యూ కాలనీ, ప్రగతి నగర్, హనుమకొండ, ఫోన్ నెంబర్: 94904 55120 9908763009, స్వగ్రామం: కోమటిపల్లి, మంగపేట మండలం, ములుగు జిల్లాకు చెందిన వ్యక్తి.. ఇతడు బ్లాక్ మెయిల్ చేయడం, నమ్మించడం తద్వారా నమ్మిన వారిని చంపి వారిదగ్గరఉన్న డబ్బు, బంగారం తీసుకోవడంగా పోలీసులు గుర్తించారు.

### పోలీసులు నిందితుడిని పట్టుకున్న విధానం
### వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ మాటల్లో..

నిందితుడు జక్కుల శ్రీనివాసరావు తను అద్దెకు ఉంటున్న ఇంటి వద్ద మృతుని తలపై రోకలి బండతో పలుమార్లు కొట్టి చంపి మృతిని కారులోనే వెనక సీటులో వేసుకొని రామన్నపేటలో రోడ్డు ప్రక్కకు కారు పార్కు చేసి వెళ్లిపోవడం జరిగింది. ఈ క్రమంలో హత్య చేసిన స్థలం వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోయినప్పటికి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి వరంగల్ ఏసీపీ నందిరాం ఆధ్వర్యంలో వరంగల్ సబ్ డివిజన్ లోని క్రైమ్ పార్టీ.. తోపాటు ఆఫీసర్ లను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి సుమారు 1000 సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిందితుడు ప్రయాణించిన ఆటోని తెలుసుకొని, వరంగల్ నగరంలో ఉన్న ఆటో డ్రైవర్లు తో మాట్లాడి వారి ద్వారా నిందితుడికి సంబంధించిన ఇంటిని తెలుసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి మృతునికి సంబంధించిన సెల్ ఫోన్, సుమారు నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలైన బ్రాస్లెట్, చైన్ తోపాటు మూడు ఉంగరాలను, నేరస్తుడు నేరం చేయడానికి ఉపయోగించిన రోకలి బండను, మృతుని రక్తంతో తడిచి ఉన్న మృతుని షర్టు రక్తపు మరకలతో ఉన్న నేరస్తుడు షర్టు ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మట్టెవాడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి.. సబ్ ఇన్స్పెక్టర్ లు విట్టల్, నవీన్, సాంబయ్య, లచ్చయ్య సబ్ డివిజన్ కు సంబంధించిన క్రైమ్ పార్టీ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా..డిసిపి సలీమా తో పాటు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి నందిరాం నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ తో నేరం చేసిన నిందితులు ఎవరైనా, ఎలాంటి తప్పు చేసినా నేరస్తులు పోలీసుల నుండి తప్పించుకోలేరని చట్టం ఎవరిని వదిలిపెట్టదని హెచ్చరించారు.

## ఎలర్జీ మందు తాగి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

**గూడూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

సీనియర్ విద్యార్థులు వేధింపులకు గురిచేస్తున్నారంటూ మనస్తాపానికి గురైన ఆరవ తరగతి విద్యార్థి ఎలర్జీ మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గూడూరులోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో శనివారం ఉదయం జరిగింది. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే ప్రయత్నం చేస్తున్న తరుణంలో విషయం బయట పడింది. ఈ వ్యవహారం మండల కేంద్రంలో చర్చనియాంశంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు, గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాఠశాలను సందర్శించి జరిగిన సంఘటనపై విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేసారు. మరోవైపు ఈ సంఘటనపై నంగారభేరి, విద్యార్థి సంఘాల నాయకులు కూడా స్పందించి భాధిత విద్యార్థితో మాట్లాడి ఈ సంఘటనకు భాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అధికారుల పట్టింపులేని ధోరణి కారణంగానే ఆశ్రమ పాఠశాలల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. సంఘటన వివరాలిలా ఉన్నాయి. గూడూరులోని గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి ఈసం రుత్విక్ శనివారం ఉదయం ఎలర్జీ నివరణ కొరకు వైద్యశాఖ వారు ఇచ్చిన లిక్విడ్‌ను సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తోటి విద్యార్థులు గమనించి ఉపాధ్యాయులకు చెప్పడంతో రుత్విక్‌ను వెంటనే స్థానిక సిహెచ్‌సికి తరలించి చికిత్స అందించారు. ఆ తర్వాత మెరుగైన వైద్యం కొరకు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎటిడిఓ భాస్కర్‌లు వేరువేరుగా ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించి జరిగిన సంఘటనపై విచారణ జరిపారు. ఆసుపత్రికి వెళ్లి భాధిత విద్యార్థితో కూడా మాట్లాడి వాంగ్మూలం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎటిడిఓ మాట్లాడుతూ విద్యార్థి కొత్తగూడ మండలం తిరుమలగండికి చెందిన వాడని, తనను పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు తరచుగా బెదిరింపులకు గురిచేస్తున్నందువల్లనే తాను లిక్విడ్ తాగానని వాంగ్మూలమిచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థి రుత్విక్ చికిత్స పొందుతున్న మానుకోట ఏరియా ఆసుపత్రికి వెళ్లి విద్యార్థితో, వైద్యులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. విద్యార్థి పరిస్థితి సాధారణ స్థితిలోనే ఉందని, ఆదివారం డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలిపారని అన్నారు. ఇదిలా ఉండగా గూడూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో నంగారభేరి రాష్ట్ర కార్యదర్శులు వాసునాయక్, జగన్‌నాయక్‌లు, ఎస్టీవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్‌లు వేరువేరుగా విద్యార్థి రుత్విక్‌ను కలిసి పరామర్శించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెచ్ఎం, వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ పరిస్థితులు నెలకొంటున్నాయని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్‌కు గురై ఇబ్బందులు పడిన నేపథ్యంలో నిర్వాహకులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## సిసిఐ కేంద్రాల్లో దోపిడి

**కేసముద్రం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు దళారులకు అడ్డాలుగా మారాయి. రైతుల పేరుతో పత్తి విక్రయించి భారీ దోపిడికి పాల్పడుతున్నారు. పత్తి రైతులకు మద్దతు ధరలు కల్పించి అండగా నిలవాల్సి న అధికార యంత్రాంగమే రైతులను నిట్టనిలువునా మోసం చేస్తున్న తీరు చర్చనియాంశంగా మారింది. నాణ్యతను సాకుగా చూపుతూ కొన్ని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను దగా చేస్తున్న వ్యవహారం యథేచ్చగా కొనసాగుతోంది. దళారులు బహిరంగంగానే ంరైతఉల నుండి పట్టాదారు పాసు పుస్తకాలు సేకరించి మోసం చేస్తున్న తీరు విస్మయం కలిగిస్తోంది. దళారులు, కొందరు మిల్లర్లు, సిసిఐ అధికారులు కుమ్మక్కయి రైతుల పేరుతో పత్తిని విక్రయించి అందిన కాడికి దోచుకుంటున్నారు. గ్రామస్థాయిలో రైతుల నుండి దళారులు పెద్ద మొత్తంలో పట్టాదారు పాస్ పుస్తకాలు సేకరించడమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం! ఖమ్మ, భద్రాద్రి, కొత్తగూడెం తదితర జిల్లాల నుండి కేసముద్రం సిసిఐ కొనుగోలు కకేంద్రాలకు పత్తి తరలించి విక్రయిస్తున్న తీరు దళారుల దోపిడి అద్దం పడుతున్నది. ఇప్పటికైనా వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు ధృష్టి పెడితే పెద్దెత్తున ఈ అక్రమాలు బయటపడే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రైతుల పేరుతో జరుగుతున్న దోపిడికి అడ్డుకట్ట వేసి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పత్తి సాగు చేసిన రైతులకు ఈ ఏడాది అడుగడుగున కష్టాలు తప్పడం లేదు. అధిక వర్షాలతో దిగుబడి పూర్తిగా పడిపోయింది. సాధారణంగా ఎకరా విస్తీర్ణంలో పది క్వింటాల్ల వరకు పత్తి దిగుబడి వస్తుంది. కాని ఈ సంవత్సరం మూడు నుండి నాలుగు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పంటను తొలిగించి ఇతర పంటలను సాగు చేస్తున్నారు, ఆ పండిన కొద్దిపాటి పంటను మార్కెట్లో అమ్ముకోవడానికి వెళ్తే అక్కడ కూడా ఇబ్బందులు తప్పడంలేదంటున్నారు. జిల్లాలో ఆరు సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసారు. కేసముద్రంలో రెండు కేంద్రాలతో పాటు తొర్రూరు, దంతాలపల్లి, మహబూబాబాద్, మరిపెడ మండలాల్లో కూడా ఈ కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. కేసముద్రం మండలంలో ఇప్పటి వరకు సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 3295 మంది రైతుల నుండి 70946 క్వింటాళ్ల పత్తిని ఖరీదు చేసినట్లు చెపుతున్నారు.

### దోపిడి జరుగుతున్నది ఇలా.....

రైతులు విక్రయానికి తీసుకెళ్లిన పత్తిని నాణ్యత, తేమ సాకుతో సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో ఖరీదు చేయకుండా నిరాకరిస్తున్నారు. ఆ పరిస్థితిలో తమ పత్తిని ప్రైవేటు వ్యాపారుల అవతారంలో ఉన్న దళారులకు వారడిగిన ధరలకు విక్రయిస్తున్నారు. దళారులు మళ్లీ ఇదే పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రానికి తరలించి మద్దతు ధరకు విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. తేమ, నాణ్యత సాకుతో రైతుల వద్ద అభ్యంతర పెడుతున్న సిసిఐ అధికారులు దళారులు తరలించిన పత్తిని మాత్రం ఎలాంటి అభ్యంతరాలు లేకుండా కాంటా పెట్టిస్తున్నారు. పత్తి ఒక క్వింటాకు రూ.5500 నుండి రూ.6500 వరకు ధర చెల్లించి కొంటున్న దళారులు మళ్లీ ఇదే పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం రూ.7400లకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో దళారులు క్వింటా పత్తిపై రవాణా ఖర్చులు పోను రూ.1000 నుండి రూ.1500 వరకు లాభం పొందుతున్నాడు. ఈ విధంగా దళారుల చేతుల్లో మోసపోతున్న రైతులు మాత్రం తమకు తెలియకుండానే భారీగా నష్టపోతున్నారు. ఇదేకాకుండా దళారుల నుండి సిసిఐ అధికారులు, మిల్లర్లు తరుగు పేరుతో క్వింటాకు రూ.300 నుండి రూ.400 వరకు టోపి పెడుతున్నారు. ఇలా రైతులకు అందాల్సి న మద్దతు ధరలను మధ్యలో దళారులు, మిల్లర్లు, సిసిఐ కొనుగోలు కేంద్రాల అధికారులు దోపిడి చేస్తున్నారు.

### మిల్లర్ల ముందస్తు విక్రయాలు....

సిసిఐ నిబంధనల ప్రకారం జిన్నంగ్ మిల్లుల యజమానులు నవంబర్ 30 వరకు క్వింటాలుకు 31 కిలోల దూదిని ఆ తర్వాత డిసెంబర్ నుండి క్వింటాకు 32 కిలోలు దూది అందించవలసి ఉంటుంది. కిలో దూది విలువ రూ.170 నుండి రూ.190 వరకు ఉంటఉంది, దీనికోసం జిల్లాలో పెద్ద మొత్తంలో ముందసఉ్త విక్రయాలు జరిపినట్లు సమాచారం. ప్రస్తుతం పత్తి లేకపోయినప్పటికీ రైతుల పేరుతో విక్రయించినట్లు చూపుతున్నారు. ఆ తర్వాత పత్తిని కాంటాలు నిర్వహించి క్వింటాలుకు 30 కిలోల దూదిని ఇవ్వనున్నట్లు సమాచారం, దీంతో క్వింటాకు రూ. 170 మిగిలుతున్నాయి.

### ఇతర జిల్లా రైతులే ఎక్కువ......

రైతులకు సౌకర్యంగా రవానా ఖర్చులు లేకుండా జిన్నింగ్ మిల్లుల వద్ద ప్రభుత్వం సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేసింది. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉంది, జిన్నింగ్ మిలుల్లఓ సిసిఐకి పత్తి విక్రయించిన రైతుల్లో ఆ ప్రాంత రైతుల సంఖ్య కంటే ఇతర జిల్లాలకు చెందిన రైతుల సంఖ్యే ఎక్కువగా ఉంటున్నది. రైతులు తమకు దగ్గరగా ఉన్న మార్కెట్లు, సిసిఐ కొనుగోలు కేంద్రాలను దాటుకొని రావాణా ఖర్చులు వెచ్చించి ఇతర జిల్లాల్లోని సిసిఐ కేంద్రాల వద్ద పత్తిని విక్రయించడం వెనక మతలబు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేసముద్రంలోని సిసిఐ కేంద్రాలకు ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన రైతులే ఎక్కువ సంఖ్యలో పత్తి విక్రయాలు జరపడం ఇందుకు ఉదాహరణగా చెపుతున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన దళారులే అక్కడి రైతుల పేరుతో ఇక్కడి సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయిస్తున్నట్లు బహిరంగ ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేయిస్తే దళారుల దోపిడి వ్యవహారమంతా బహిర్గతమవుతుందని, పత్తి విక్రయాల సమయంలో సిసి పుటేజిలను పరిశీలిస్తే నిజాలు బయటపడతాయని అంటున్నారు. ఇదిలా ఉండగా పత్తి రైతులు తమ ఉత్పత్తులను నేరుగా సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు కోరారు. రైతులు దళారులను ప్రోత్స హించడం వల్లనే తోటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇతర జిల్లాల పత్తి రైతుల నుండి కాకుండా వ్యవసాయాధికారులు ధృవీకరించిన స్థానిక రైతుల నుండే పత్తి కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే దళారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### -మార్కెట్ చైర్మన్ పాలాయి

చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



ధాన్యం విక్రయంలో రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగానే పనిచేస్తుందన్నారు. సన్న రకం ధాన్యానికి అదనంగా 500 వస్తున్నాయన్నారు. ఈ క్రమంలో రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. ధాన్యం కాంటాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, సొసైటి సీఈవో చిట్టె రవి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ కోరే కుమారస్వామి, మాజీ సర్పంచ్ తూటి పావని, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, ఉపాధ్యక్షులు రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిచేరు రాజేందర్, నర్సయ్య గౌడ్, మధుసూదన్ రెడ్డి, వీరన్న నాయక్, భద్రయ్య, సారయ్య, కుమార్ స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ సివిల్ సప్లై భవనం ముట్టడి విజయవంతం చేయాలి

నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త




నర్సంపేట పట్టణంలో శనివారం సివిల్ సప్లై గోదాం ప్రాంగణం యందు జరిగిన సమావేశంలో హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ ఛలో హైదరాబాద్ సివిల్ సప్లై భవనం ముట్టడి విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిస్తూ సివిల్ సప్లై హమాలీ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై కమిషనర్ ముందు జరిగిన చర్చల్లో భాగంగా గత 04 అక్టోబర్ 2024 తారీఖున అగ్రిమెంట్ చేయడం జరిగింది కానీ రేట్లు పెంచిన జీవో విడుదల చేయకుండా ఆపడం జరిగిందన్నారు. డిసెంబర్ 5, 2024రోజున కమిషనర్‌ను జీవో విడుదల చేయాలని పెరిగిన రేట్ల ఏరియల్ జనవరి 2024 నుండి ఇప్పటివరకు బోనస్ కట్టుకోవాలని స్వీటు హమాలీలకు ఇన్సూరెన్స్ పెంచిన రేట్ల జీవోను డిసెంబర్ 17వ తేదీ వరకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేయని యెడల మరుసటి రోజు 18 డిసెంబర్ 25 సివిల్ సప్లై భవనమును ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే. నరసింహ, బి. కిషోర్, కే. మల్లయ్య, జి. కుమార్, టి. కుమార్, ఆర్ సంతోష్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

నల్లబెల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ వసతి గృహంలో ఎబీఎస్ఎఫ్ స్వేరోస్ విద్యార్థి నాయకులు శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు చలి తీవ్రతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకురాగా అట్టి విద్యార్థులు సమస్యపై స్పందించి స్ఫూర్తి ఛ్చంద సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బీసీ హాస్టల్లో చదువుతున్న 40మంది విద్యార్థులకు దుప్పట్లు అందించడం అభినందనీయమని ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. విద్యార్థుల ఏర్పాటు చేసిన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సంక్షేమ అధికారి శంకర్, బీసీ హాస్టల్ సంక్షేమ అధికారి రాజేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ఎమ్మెల్యేపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త




వెలమ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినే విధంగా తీవ్ర దుర్భాషలాడాడని పేర్కొంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో వెలమ సంఘం నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెలమ పరపతి సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల విశ్వాసం విదేయత ఉండాల్సిన ఓ ప్రజాప్రతినిధి చట్టసభల్లో ఉండే వ్యక్తి ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ వెలమ సామాజిక వర్గంపై చెప్పుకోలేని విధంగా నానా దుర్భషలాడటం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉండి ఇలా కులాన్ని టార్గెట్ చేస్తూ వెలమ కులస్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే శంకర్ బేషరతుగా క్షమాపన చెప్పడంతో పాటు ఆయన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి పదజాలం వాడి ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించిన ఎమ్మెల్యేను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన పదవి నుండి తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీరి వెంట సందినేని సంపత్‌రావు, పొడుపుగంటి రాజేశ్వర్‌రావు, దూలపల్లి రవీందర్‌రావు, బచ్చు సంపత్‌రావు, గుజ్జు సంపత్‌రావు తదితరులు ఉన్నారు.

## నల్లబ్యాడ్జీలతో ఆటో కార్మికులు నిరసన

చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆటో కార్మికులు మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏడాది పూర్తయిన అమలుకాకపోవడంతో వారంతా నిరసన చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు బండారి సత్యం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికుల ఉపాధికి గండిపడిందన్నారు. కనీసం నెల నెల చీటీలు చెల్లించలేక పోతున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆటో కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాదు రాజు, క్యాషియర్, ఉప్పుల రాజు, మల్ల ఉప్పయ్య, కంప సారయ్య, ఎనగందుల ఐలిరెడ్డి, ముదురుకోల బిక్షపతి, నాంపల్లి సంపత్, పైనాల రాజేష్, ఎండి. బాషా, తాళ్లపల్లి రమేష్, కుమారస్వామి, కొరెడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహం సాంప్రదాయానికి విరుద్ధం..!

### బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదార గీత

మహదేవపూర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త



తెలంగాణ తల్లి విగ్రహం కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో సాంప్రదాయానికి విరుద్ధమని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కేదారి గీత శనివారం ఆరోపించారు. బతుకమ్మ బోనం లేకుండా తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి అవమానం అని అన్నారు. బతుకమ్మ బోనం లేకుండా ఉంటే ఆంధ్ర తల్లి అవుతుందే కానీ తెలంగాణ తల్లి ఎలా అవుతుందని ప్రశ్నించారు. మార్పు అంటే అవతారాలు మార్చడమేనా అని వారు ప్రశ్నించారు. ఏది ఏమైనా పురుడు పోసుకున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆవిర్భవించిన తెలంగాణ తల్లి రూపం మార్పు చేయడంలో ప్రభుత్వ నియంత ఎంతైనా ఉందని వారన్నారు. నియంత పోకడ లేకుండా తెలంగాణ ప్రజలను గౌరవించేలా స్ఫూర్తిదాయకంగా విగ్రహాలు అయినా, ఎవరినైనా గౌరవించేలా ఉండాలని వారు కొనియాడారు.

## దాడికేసులో దంపతులపై కేసు నమోదు

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్7, ప్రభాతవార్త:

మండలంలోని నేతాజి తండాకు చెందిన గుగులోతు వీరన్న కిరాణంలో అదేతండాకు చెందిన ఇద్దరు మహిళలు రూ.15లే దొంగలించారనే నేపంతో వారిని వీరన్న అతని భార్య తీవ్రంగా కొట్టడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక తెలిపారు. పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి

నెల్లికుదురు, డిసెంబర్ 7, ప్రభాతవార్త



విద్యార్థులతోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరికి రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ కోడిచింతల రాజు, ఎస్సై చిర్ర రమేష్‌బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బహుజన చైతన్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ... అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తితో భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంను నిర్మించుకునానమని, పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ ఆలోచనలతోపాటు భావ ప్రకటన స్వేచ్ఛను అంతస్తులు అవకాశాల్లోను రాజ్యాంగం సమానత్వం కల్పించడానికి రాజ్యాంగం మనకు అవకాశాలు కల్పించందన్నారు. పౌరులందరూ రాజ్యాంగాన్ని అధ్యయించి హక్కులు విధులు బాధ్యతతో సమాజంలో ఉత్తమ పౌరులుగా నిలువాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎంపిటి బానోతు పద్మ, జూనియర్ కళాశాల, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌లు, వివిధ పాఠశాలల ఎచ్ఎంలు, ప్రజా, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు తదతరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మ దహనం చేసిన వెలమ సంఘం నాయకులు

భూపాలపల్లి టౌన్ , డిసెంబర్ 7, ప్రభాతవార్త :



షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మను వెలమ సంఘం నాయకులు దహనం చేశారు అంబేద్కర్ కూడలిలో శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు తమ సామాజిక వర్గం పట్ల ఎమ్మెల్యే అనిచిత వ్యాఖ్యలు చేశారంటూ మండిపడ్డారు వెంటనే ఎమ్మెల్యే బహిరంగ క్షేమపన చెప్పాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామంటూ హెచ్చరించారు ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేద్కర్ కూడలిలో మనోహరంగా ఏర్పడడంతో రోడ్డుకు ఇరువైపులా జాతీయ రహదారి స్తంభించిపోయింది వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో అరగంట పాటు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న సంఘం నాయకులను విరమింపజేసి తనకు తరలించారు అనంతరం నిలిచిపోయిన ట్రాఫిక్ ను క్లియర్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మనోహర్ రావు , పుల్లూరి బాబురావు, మధు వంశీ, లక్ష్మీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు శ్రమదానం.

పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 7.

తుపాకులు, లాఠీలతో నిత్యం ప్రజల రక్షణ కోసం క్షణం తీరిక లేకుండా ప్రజాల భద్రత కోసం సేవాలు అందించే పోలీసులు శనివారం శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శభరీష్ , మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశానుసారం ఇ బయ్యారం ఎస్ ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించే శ్రమదానం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల విధులను తామే స్వయంగా చేస్తూ ఎస్ఐ రాజ్ కుమార్ నేతృత్వంలో శభాష్ పోలీస్ అనిపించుకున్నారు. స్టేషన్ ఆవరణలో ఉన్న పిచ్చి చెట్లని తొలగించి మొక్కలను నాటారు.




## కాళేశ్వరం ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి

కాళేశ్వరం డిసెంబర్ 7 ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఈఓ ఏ మారుతీ, సూపరింటెడెంట్ బుర్రి శ్రీనివాస్,గ్రామ ప్రజలు భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలపై కళా యాత్ర

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 ప్రజా కళాయాత్ర తేదీ 19 రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రారంభమై 19 వ రోజుకు కళాయాత్ర ధన్వాడ గ్రామానికి శనివారం చేరుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి ఆరు గ్యారెంటీలపై ఒనపాకల కుమార్ తెలంగాణ సాంస్క ృతిక సారధి కళాబృందం 6 గ్యారంటీలపై విస్తృత ప్రచారం, వారి ఆటపాటల, మాటల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అనూహ్యస్పందన ఏర్పడుతుందని, ఇట్టి ప్రజా కళా యాత్ర శనివారంతో ముగిసిందని తెలిపారు. ప్రజా కళా యాత్ర జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఇచ్చేటువంటి ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువయ్యే విధంగా విస్తృత ప్రచారం చేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో కళాకారులు ఒనపాకల కుమార్, ఆత్మకూరు మహేందర్, సోదారి సురేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, చీకట్ల శంకర్, చిలుముల మధుబాబు, పులి రాధిక, జాడి సుమలత, సిగ్గం శిరీష, కాస స్వాతి, గడ్డం నాగమణి లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



కాటారం మండలంలో పలు కుటుంబాలను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. కాటారం మండలం దుబ్బపల్లి గ్రామంలో మట్కారి శివదర్శన్ మరణించగ వారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి, ధర్మసాగార్ గ్రామంలో తోట వెంకటమ్మ, కొరవేణి చిలుకమ్మ లు ఇటీవల మరణించిన వారి కుటుంబాలను, ఒడిపిలవంచ గ్రామంలో ఆరెళ్ళ రుక్కమ్మ ఇటీవల మరణించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. టిఆర్ఎస్ పార్టీ కాటారం మండలం ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రామిల్ల కిరణ్, నరివేద్ది శ్రీనివాస్, కొండగొర్ల వెంకటస్వామి, బాసాని రవి, జిల్లెల్ల శంకర్,కొండపర్తి రవి ,గాజుల విక్రమ్, రాజు, నర్సయ్య, చిట్యాల సమ్మయ్య, తోట శ్రీనివాస్ , మధుకర్, కందికొండ రాజు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు గ్యాస్ సబ్సిడీని పొందాలి

**కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్**

**కాటారంలో మహాలక్ష్మీ పథకంపై అవగాహన సదస్సు**

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా జై దేవ్ ఇండియన్ గ్యాస్ కాటారం వారి ఆధ్వర్యంలో గ్యాస్ వినియోగదారులకు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై శనివారం ఉదయం అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ హాజరై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలలో భాగంగా



మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సబ్సిడీ వర్తింపజేసే విధానాలపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని కావున రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ దేవరాజ్ మాట్లాడుతూ..మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని వర్తింపజేసేందుకుగాను గ్యాస్ వినియోగదారులు తెల్ల రేషన్ కార్డ్,ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా జిరాక్స్, మొబైల్ నెంబరు కలిగివుండి గ్యాస్ ఏజెన్సీ వద్దకు వారి యొక్క కన్స్యూమర్ బుక్కుతో వెళ్లి సబ్సిడీ పొందవచ్చునని తెలియపరిచారు. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీని అర్హులైన ప్రతి ఒక్క గ్యాస్ వినియోగదారులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, వినియోగదారులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి**

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

క్తాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ప్రజలు సంతోషంగా ఉండటాన్ని ప్రతి పక్ష నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆరోపించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి యాడది గడుస్తున్న శుభ సందర్భం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసినటువంటి ప్రజా సంక్షేమ పథకాల గురించి విజయోత్సవ వారోత్సవాల కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్న నేపథ్యం లో ప్రతి పక్ష నాయకులు ప్రజా ప్రభుత్వాన్ని అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.మంథని మాజీ ఎంఎల్ఏ పుట్ట మధు మంథని నియోజకవర్గం లో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలనీ ఓర్వలేక రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పైన బురదజల్లే ప్రయత్నం చేస్తు రోజు పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయంలో ప్రజా సంక్షేమన్ని మరిచి ప్రజా ధనాన్ని వృద్ధి చేసి రాష్ట్ర ఖజానానీ కాలి చేశారని ప్రజా ధనాన్ని ప్రాజెక్టులా పేరిట దోచుకుని వేలాది కోట్లు కమిషన్ల పేరిట వెనకేసుకున్నారని



తెలియజేశారు.ప్రజా పాలన గురించి మాట్లాడే అర్హత పుట్ట మధు కి లేదని, ప్రజలని కపట ప్రేమతో వంచన చేసి ఎంఎల్ఏ గా గెలిచిన తరువాత అక్రమంగా అస్తులని కూడగట్టుకొని మంథని నియోజకవర్గం లో రౌడీ రాజకీయం చేస్తూ మంథని ప్రాంత ప్రాలని భయభ్రాంతులకు గురుచేసేవారని మన ప్రాంతం లోనే మేడిగడ్డ ప్రాజెక్టు ఉన్నాకూడా మన ప్రాంతం లో ఒక్క ఎకరానికి కూడా నీరందించే ప్రయత్నం చేయలేదని ఆ ప్రాజెక్టు వలన ప్రాంత రైతన్నలకు సంబంధించిన పంట పొలాలు ముంపుకి గురి అవుతున్న పట్టించుకోకుండా పంట నష్ట పరిహారం అందించకుండా నేను కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాడని, గడిచిన పది సంవత్సరాలలో ప్రజా శ్రేయస్సును మరిచి కాలయాపన చేసి నేడు ప్రజల ఇచ్చినటువంటి తీర్పును గౌరవించకుండ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గనికి కేటాయిస్తున్న నిధులన్ని చూసి మంథని నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందితే తనకి రాబోయే కాలంలో రాజకీయ మనుగడ కోల్పోతానని ప్రజా వంచన పేరిట అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.అలాగే యువ నాయకులు శ్రీను బాబు ప్రజలకి అందు బాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్న అంటూ సమస్య పరిష్కారం కోసం అనుక్షణం కృషి చేస్తున్నారని తెలిపారు. శ్రీధర్ బాబు మీద అసత్యాలు ప్రచారం చేసే ముందు తనని తాను ఆత్మవిమర్శ చేసుకొని మాట్లాడాలని, మరసారి ఈలాంటి ఆరోపణలు చెస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరిరమేష్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీమల రాజు, భూపెల్లి రాజు, కొట్టే ప్రభాకర్, మంత్రి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల నిర్వహణకు అంచనాలు రూపొందించాలి.!

**కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి

వచ్చే సంవత్సరం మే నెలలో నిర్వహించే సరస్వతీ పుష్కరాలు నిర్వహణకు అధికారులు అంచనాలు నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కరాలు నిర్వహణపై రెవెన్యూ, దేవాదాయ, పంచాయతి రాజ్ సమాచార, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మత్స్యశాఖ అధికారులతో సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం కాళేశ్వరంలో మే 15వ తేదీ నుండి 26 వ తేదీ వరకు 12 రోజుల పాటు పుష్కరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే నెలలో



నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లకు సంబంధించిన అంచనాలను తయారు చేసి నివేదిక అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య కార్మికులను నియమించాలని డిపిఓ కు సూచించారు. గ్రామీణ మంచినీటి శాఖ ద్వారా పట్టంలోని ప్రధాన కూడళ్ళ, గోదావరి, దేవాలయ పరిసర ప్రాంతాలలో సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక, శాశ్వత మరుగుదొడ్లు నిర్మించాలని తెలిపారు. భక్తులు స్నానాల కోసం నల్లాలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిపిఓ నారాయణరావు, డిపిఆర్వో శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈ ఓ మారుతి, తహసిల్దారులు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు విద్య వైద్యం నీడ అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## -టెక్స్‌టైల్ పార్కులో 12కోట్ల58లక్షల మౌళిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
## -863మంది భూ నిర్వాసితుల లబ్దిదారులకు లాటరీ ద్వారా ఫ్లాట్ల కేటాయింపు
## -సంగెం మండంలో 4కోట్ల 80లక్షలతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన
## -మంత్రి గుగ్గిల్ల శ్రీధర్‌బాబు

*సంగెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు వైద్య, వైద్యం నీడను అందించాలన్నదే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుగ్గిల్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో గల కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లాటరీ పద్ధతి ద్వారా నెంబర్ల ప్రకారం ప్లాట్లు కేటాయించడం కోసం అదేవిధ:గా గొర్రె కుంటలోని బ్రాహ్మణ భవన కమ్యూనిటి హాల్‌ను ప్రారంభించడానికి మంత్రి శ్రీధర్‌బాబు టెక్స్‌టైల్ పార్కును సందర్శించారు. పార్కులు భూములు కోల్పోయిన రైతులకు ఇందులో అర ఎకరం కోల్పోయిన రైతులకు 75 గజాలు, ఎకరం కోల్పోయిన రైతులకు 100 గజాల స్థలం ఇస్తున్నామని అన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్కులో వరదల వల్ల ముంపునకు గురి కాకుండా డ్రైనేజీలు, రిటైనింగ్ వాల్స్ నిర్మించుటకు ముఖ్యమంత్రి ఇటీవల నిధులు మంజూరి చేశారని ఆయా పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. టెక్స్‌టైల్ పార్కులో పూర్తి స్థాయిలో ఆహ్లాదకరంగా ఉండేలా పచ్చదనం పెంచుటకు అధికంగా చెట్లు పెంచాలని ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు గ్యారంటీలను అమలు చేశామని ఉచిత బస్సు ద్వారా 120 కోట్ల మంది మహిళలకు జీరో టికెట్ అందించామన్నారు. అదేవిధంగా రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10లక్షలకు, రైతు పండించిన పంటకు కనీసం మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారిగా పనిచేస్తుందని, 80 శాతం మందికి ఉచిత కరెంట్ ఇస్తున్నామని, నాటి పది సంవత్సరాల కాలంలో గాడితప్పిన వ్యవస్థను మంచిగాడిలో పెడుతున్నామని ఆయన తెలపారు. ఇచ్చిన ప్రతిహామిని అమలు చేస్తామని ఇందులో వెనుకాడటానికి ఎలాంటి సందేహం లేదని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిర్భయంగా ఉండాలని ప్రతిపక్షాలు చేసే ఊకదంపుడు మాటలు నమ్మి మోసపోవద్దని రాభోయే నాలుగు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మంచి తీరుతెన్నులతో తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. రాష్ట్రంలోని విద్య వ్యవ్యస్థపై ప్రత్యేక దృష్టి సారించిందని, వసతి గృహాల్లో విద్యార్థులతో కాస్మొటిక్ డైట్ ఛార్జిని పెంచామని, ప్రైవేటు పాఠశాలకు దిటుగా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించుటకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు లేఔట్ ప్లాట్లు కేటాయించి భూ పట్టాలు అందించిన కోట్లాది రూపాయల అభివృద్ధి చేసిన ఐటి శాఖ మాత్యులు గుగ్గిల్ల శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. టెక్స్‌టైల్ పార్కులో ఉపాధికల్పన నిమిత్తం సంగెం, గీసుగొండ మండలాల్లోని మహిళలకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మాస్టర్ ట్రైనర్ల ద్వారా మహిళలకు శిక్షణ కల్పించి టెక్స్‌టైల్ పార్కులో ఉపాధి కల్పిస్తామని ఇందుకోసం సంగెం, దామెర మండలాల్లో డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి నిరుద్యోగి యువతీ యువకులకు టెక్స్‌టైల్ పార్కులో ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ సత్యశారద, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగామ రమేష్, జిల్లా నాయకులు సోమిడి అంజన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, సంగెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సొల్లేటి మాధవరెడ్డి, గీసుగొండ మండల అధ్యక్షుడు చాడ కొమురారెడ్డి, కందకట్ల నరహరి, మెట్టుపల్లి రమేష్, సంగెం మండల మాజీ ఎంపిపి బొమ్మగాని సౌందర్య, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభానుడి

*సెంబర్ 7, ప్రభాతవార్త*




బాలసముద్రం :ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావులలో ఒకరని యావత్ ప్రపంచం అంబేద్కర్ ని గుర్తించిందని అన్నారు. నిజానికి ఆయన ఆర్థిక శాస్త్రవేత్త అని అన్నారు. భారతదేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. తన రచనల్లో అన్ని కులాలకు, అన్ని మతాలకు, అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ రాజ్యాంగం రచించారు అని అన్నారు. మనం చేసే ప్రతి తప్పు మన వెనుక మన జనరేషన్ కు నష్టం జరుగుతుందని అన్నారు. భారతదేశం బ్రిటిష్ పరిపాలనలో ఉన్నా కూడా బ్రిటిష్ వారిని నిన్న జాతుల వారికి రిజర్వేషన్ కావాలని కోరాడని అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ 1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు మాట్లాడుతూ తన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశాడని తన స్వార్థం కోసం పనిచేసి ఉంటే ఒక పెద్ద బిల్ గేట్ అయ్యేవాడిని, కానీ అలా కాకుండా మన దేశం కోసం త్యాగం చేసి మంచి సమాజాన్ని స్థాపించుటకు కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ ముందుచూపుతో ఆర్టికల్ 3 ప్రవేశ పెట్టడం వల్ల ఈ రోజున తెలంగాణ సాధించమని అన్నారు. తన తల్లి, తండ్రి తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన గురువు తన దైవం అని అన్నారు. పిఓ అర్పిత, ఏవో ఆఫీస్ సూపర్ సూపరింటెండెంట్ సురేందర్, పిఓ ఆఫీస్ సూపర్నెంట్ వీరన్న, అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి ఆర్ ఎం పి ఏ రమేష్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్షులు గూడెల్లి దేవేందర్, రీజినల్ సహాయ కార్యదర్శులు ఐ. ప్రభాకర్, పి. రాములు, రీజనల్ మాజీ కార్యదర్శి తోట శ్రీనివాస్, రీజనల్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టు స్వామి, వరంగల్ 1 డిపో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ మురళి, కార్యదర్శి డి. శ్రీనివాస్ మరియు ఆర్ఎం ఆఫీస్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది మరియు వివిధ డిపోల నుంచి వచ్చిన కార్మికులు పాల్గొన్నారు.

## అరుణాచల గిరిప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సేవలు

*డిసెంబర్ 7, ప్రభాతవార్త*

బాలసముద్రం :తమిళనాడులోని అరుణాచల గిరిప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు శుభవార్త! డిసెంబర్ 15న పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో జరుగనున్న గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (గిబిళీళిగిది) వరంగల్1 డిపో అందుబాటులోకి తెచ్చింది అని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ డి విజయభాను తెలియజేశారు డిసెంబర్ 13, మధ్యాహ్నం 3:00 గంటలకు హనుమకొండ బస్టాండ్ నుండి బయలు దేరి డిసెంబర్ 14 ఉదయం 6:00 గంటలకు కాణిపాకంలోని శ్రీ విగ్నేశ్వరుని దర్శనం. మధ్యాహ్నం 1:00 గంటలకు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం. సాయంత్రం అరుణాచలానికి చేరుకుంటుంది అని అన్నారు. డిసెంబర్ 15, గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత మధ్యాహ్నం అరుణాచలం నుండి బయలుదేరుతుంది మీరు ఏ విధంగా అని అన్నారు.



డిసెంబర్ 16, ఉదయం శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం దర్శనం అనంతరం హనుమకొండ చేరుకుంటుంది అని అన్నారు. ప్యాకేజీ ధ రపెద్దలకు: ..4,500 పిల్లలకు: ..3,000 ఈ ధరలో సెస్సార్జీలు, టోల్ టాక్సులు, బార్డర్ టాక్సులు కలుపుకొని టూర్ ప్యాకేజీ అందించబడుతుంది అని అన్నారు. రిజర్వేషన్ వివరాలు భక్తులు ముందస్తుగ్గా వెబ్‌సైట్ ద్వారా తమ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. అదనంగా, హనుమకొండ బస్ స్టేషన్ లేదా సమీపంలోని గిబిళీళిగిది రిజర్వేషన్ కౌంటర్లలో కూడా టికెట్లు పొందవచ్చు. వివరాల కోసం ఈ క్రింది నంబర్స్ కి సంప్రదించాలి అని అన్నారు. 9959226056 9014169807 ఈ ప్రత్యేక టూర్ ప్యాకేజీని ఉపయోగించుకొని భక్తులు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించగలరని వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ డి.విజయభాను గారు కోరారు.




## వరంగల్ టు డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా 68వ వర్ధంతి సందర్భంగా నివాళి

*డిసెంబర్ 7, ప్రభాతవార్త బాలసముద్రం*



:శుక్రవారం వరంగల్ 2 డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న మాట్లాడుతూ ప్రపంచ దేశాలు హర్షించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ నిమ్నజాతుల కోసం ఎనలేని కృషి చేశారు అని అన్నారు. స్త్రీలకు పురుషులతో సమానంగా హక్కులు కల్పించిన గొప్ప మేధావని, విభిన్న జాతులు భిన్న మతాలు విభిన్న కులాల కోసం అందరికీ సమాన హక్కులు కల్పించి భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారని అన్నారు. కార్యక్రమంలో ఎంఎఫ్ అమల, డిఎం ఆఫీస్ సూపర్నెంట్ సురేష్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ డి.ఎల్. రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ డిపో అధ్యక్ష కార్యదర్శులు సెట్రామ్, ప్రసాద్, వెంకన్న, శ్యాం శివప్రసాద్ మరియు సూపర్వైజర్లు, గ్యారేజ్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## పరకాల డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి లో ఘన నివాళి

*డిసెంబర్ 7, ప్రభాతవార్త బాలసముద్రం :*



పరకాల డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క 68వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు శ్రీ లౌడియా గోవర్ధన్ గారి అధ్యక్షతన కార్యక్రమం జరిగినది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ పరకాల డిపో సెక్రటరీ ఈ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం బలహీన వర్గాలకు చెందిన వాడే కాదని ఆయన అందరివాడు అని అన్నారు. అమెరికా అధ్యక్షుడు అయిన డోనాల్డ్ ట్రంప్ గారు తాను గెలిచిన సందర్భంగా వాక్యాన్ని ఇచ్చిన మాటలు ఏమనగా ద బిగ్గెస్ట్ పర్సనాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇన్ ద వరల్డ్, ఐ సెల్యూట్,, అని ట్రంప్ అన్నారని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పరకాల డిపో మేనేజర్ రవిచంద్ర మాట్లాడుతూ ప్రపంచ మేధావి, విద్యావంతుడు, మన భారతీయుడు కావడం మన అందరి అదృష్టం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీ సోదర రామకృష్ణ గారు, టి సూర్య గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ. రవీందర్, ఛైర్మన్ డి. మోహన్, మరియు ట్రెజరర్ ఎం. సునీత, సూపర్వైజర్లు సెక్యూరిటీ సిబ్బంది గ్యారేజ్ సిబ్బంది కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉకల్లు గ్రామంలో సిసి రోడ్ పనుల శంకుస్థాపన

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 7*



స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి "హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి" గారి ఆదేశాల మేరకు ఈ రోజు రాయపర్తి మండలం, ఊకల్ గ్రామంలో పర్యటించి, ఎస్ డిఎఫ్ గ్రాంట్ నిధులతో మంజురైనా సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొనీ ప్రారంభించిన తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు ..జాటోత్ హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఖిఈదులకంటి రవీందర్ రేడ్డి" ఈ కార్యక్రమంలో వర్ధణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రేడ్డి, మండల ముఖ్య నాయకులు:మాచర్ల ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు భూడిద రవి, ర్నెటలా గోవర్ధన్ రేడ్డి, వల్లపు కుమార్, మ్నాదాటి సుదర్శన్ రేడ్డి, ముద్రబోయిన వెంకన్న, మందపురి మహేందర్, లేతకుల యాదవ రేడ్డి, దేదావత్ రామ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ధర్మ సమాజ పార్టీ నిరాహార దీక్షను ప్రారంభించిన ముంజల

*ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :*




ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష ను ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ రెండవ రోజు దీక్షలను ప్రారంభించిన ముంజల బిక్షపతి గౌడ్ అనంతరం నిరాహార దీక్షలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజు ఆదేశానుసారంగా ఈరోజు జిల్లా కేంద్రంలో ప్రధాన సమస్యలపై దీక్షలు కొనసాగించడం చాలా గర్వించదగ్గ విషయమని ముంజల అన్నారు. కనీసం మనిషి ఉండడానికి సొంత ఇల్లు నీటి సౌకర్యం విద్య వైద్య సామాన్య ప్రజలకు అందుబాటులోకి ఉండాలని ఆయన అన్నారు. కుటుంబానికి ఒక ఎకరం కేటాయించాలని నీటి సౌకర్యం కల్పించాలని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించాలని ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ముంజల అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మనోహర్ రాజ్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలకు అండగా నిలవాలి

### తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్

*ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :*



హైదరాబాద్ క్యూ న్యూస్ కార్యాలయంఖిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఖిను మర్యాదపూర్వకంగా కలిసిన మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులతో మాట్లాడుతూ స్థానిక సమస్యలఖిపై అరా తీశారు... నిత్యం సామాన్య ప్రజలకు అండగా ఉంటూ పేద ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు వచ్చిన వారి పక్షాన నిలబడి సమస్యల సాధనకై కృషి చేయాలని, అలాగే విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు, సామాన్య ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీమ్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కౌటం రవి పటేల్, జనగాం జిల్లా కో ఆర్డినేటర్ తుప్పతి శ్రీనివాస్, హైమద్ పాషా, టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలపై కళా ప్రదర్శనలు

*ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండి రహీముద్దీన్ కళా బృందం శనివారం ములుగు మండలం పులిగుండం, సారంగపల్లి, ఆరేపల్లి, గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగం... సద్విని పరుచుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహిస్తున్నారు. రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్, బొడ కిషన్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

## అటవీ రోదనను అర్థం చేసుకునేదెవరు?

### పర్యావరణ వేత్త డాక్టర్ సుతారి సతీష్

*ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :*

ఆగస్టు 31, 2024 రోజు పీడనంలో తేడా వలన ఏర్పడ్డ సమాంతర గాలుల (టోర్నాడో లాంటి) వల్ల అధికారిక లెక్కల ప్రకారమే ఏటూరునాగారం అభయారణ్యంలో సుమారు 334 హెక్టారులలో మేడారం తాడ్వాయి, దొడ్ల కొత్తూరు, జలగలంచ లవ్వాల ప్రాంతాల లో దాదాపు రెండు లక్షలకు పైన చెట్లు నేలకొరిగాయి... క్షేత్రస్థాయి పరిశీలనకు సెప్టెంబర్ 3, 4 తేదీలలో విధ్వంసం జరిగిన ప్రాంతంలో పీసీసీఫ్ డా. డోబ్రీయల్ పర్యటించి పలు సూచనలు చేయడంతో పాటు, హైదరాబాద్ లోని అరణ్య భవనంలో సెప్టెంబర్ 24 న ఉన్నత స్థాయి సమావేశం పెట్టి పలు చర్యలు చేపట్టాలని అనుకొన్నా, ఆచరణలో మాత్రం శూన్యంగా తయారయ్యింది. అభయారణ్యంలో జరిగిన అటవీ విధ్వంసాన్ని డా. సుతారి సతీష్ జాతీయ స్థాయిలో, చాలా ప్రాధాన్యం గడించిన కరెంట్ సైన్స్ జర్నల్ లో నవంబర్ 25, 2024 న శాస్త్రోక్తంగా పలు సూచనలు చేయడం జరిగింది. అటవీ నష్టం జరిగిన ప్రాంతంలో స్థానిక మొక్కల పెరుగుదల, రెజెనెరేషన్ బాగానే ఉంది, చెట్లు కూలిపోయిన ప్రాంతంలో స్థానిక మొక్కల విత్తనాలను లేదా నర్సరీ లలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పెంచిన స్థానిక మొక్కలను మాత్రమే నాటి, అక్కడి జీవవైద్యానికి ఇబ్బంది కాకుండా చర్యలు చేపట్టాలి. అటవీ శాఖ అధికారులు చెపుతున్నట్లు విపత్తు జరిగిన ప్రాంతం చుట్టూ గొలుసుకట్టు కంచె వేయడం, ఖాళీ ప్రాంతాలలో వెదురు మొక్కలను మాత్రమే పెట్టడం అనేది అర్థరాహిత్యం. వైపరీత్యం జరిగిన ప్రాంతం చుట్టూ కంచె వేయడం వల్ల అటవీ జంతువుల యొక్క కదలికలు ఇబ్బంది అవడమే కాక, వాటి ప్రత్యుత్పత్తి కి కూడా ఇబ్బంది కలుగుతుంది. వెదురు వంటి గడ్డి జాతి



మొక్కలను మాత్రమే ఖాళీ ప్రాంతాలలో నాటడం వల్ల అనుకున్నంత స్థాయిలో ప్రతిఫలం ఉండదు, అటవీ జంతువులకు సరైన ఆహారం దొరకదు, అంతేకాక ఒకసారి ఆ మొక్కలు పుష్పించాక, జీవిత కాలం ముగుస్తుంది, వెదురు లిట్టర్ వల్ల అటవిలో మంటలు ఎక్కువ వ్యాపించే అవకాశం ఉంది. అటవీ ప్రాంతంలో ఆహార గొలుసు దెబ్బతింటుంది. కాబట్టి విధిగా వైవిధ్యం ఉండేట్లు, వివిధ స్థానిక మొక్కల జాతులను నాటాలి, లేదా విత్తనాలను నాటాలి. ఇప్పటికైనా, అధికారులు అటవీ శాఖలో అనుభవం గడించిన నిపుణులచే, ప్రొఫెసర్లు, పరిశోధకులచే విస్తృత స్థాయి చర్చలు చేసాక మాత్రమే ముందుకు పోవాలి, అంతేకాని అనాలోచిత, అశాస్త్రీయమైన పద్ధతులు చేపట్టి సమయాన్ని, డబ్బులను వృధా చేయొద్దు. అభయారణ్యం యొక్క వైవిధ్యాన్ని చెడగొట్టొద్దు. అంతేకాక, ప్రకృతి వైపరీత్యం జరిగి వంద రోజులైనా, ఇప్పటికి దానిపై తీసుకున్న, తీసుకోబోయే చర్యలతో సమగ్ర నివేదిక ను బహిర్గతం చేయాలి.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వివరాలను నమోదు చేయడం కీలకం

### ఎలాంటి పొరపాట్లు తావివ్వద్దు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

*ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులను గుర్తించడానికి ఇండ్ల స్థలాల వివరాల నమోదు కీలకమని, నమోదు సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఇంచార్జ్ సంపత్ రావు తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామ కార్యదర్శులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి స్థలాన్ని పరిశీలించి ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలను సేకరించాలని సూచించారు. లబ్ధిదారులు ఇండ్ల వద్ద లేని పక్షంలో వలస వెళ్లిన వారికి సెల్ ఫోన్ ద్వారా వివరాలను సేకరించాలని, వివరాల సేకరణను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన గడువు లోగా వివరాలను సేకరించాలని, ఎలాంటి తప్పులు లేకుండా పూర్తిచేయాలని అన్నారు. సేకరించిన వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆన్లైన్లో నమోదు చేసే సమయం లో ఎలాంటి సమస్య తలెత్తిన సంబంధిత ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గ్రామాలలో చేపట్టిన వివరాల సేకరణ పూర్తి సమాచారాన్ని ఎప్పటికి అప్పుడు జిల్లా అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులు ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



పసర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో 35 సంవత్సరాల క్రితం తమతో 198889 టెన్త్ క్లాస్ చదివిన విద్యార్థులలో కోట గడ్డ గ్రామానికిచెందిన తోటి విద్యార్థి అయిన పూర్ణచంద్రరావు, అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో .. శనివారం తోటి విద్యార్థులందరూ కలిసి 15 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని పూర్ణచంద్రరావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు, మేడిపల్లి వెంకటేశ్వర్లు, పల్లపు వెంకన్న, రెడ్డి కరుణాకర్ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, మునిగాల ఉదయ్ కుమార్, కూర రాజేంద్రప్రసాద్, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కొత్త సుధాకర్ రెడ్డి, కంచర్ల కృష్ణ ప్రసాద్, చిన్ననాటి క్లాస్మెంట్ల అందరి సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తక్షణ ఆర్థిక సహాయం పై కుటుంబ సభ్యులు, కోట గడ్డ గ్రామస్తులు 35 సంవత్సరాల మిత్ర బృందంవారికి అభినందనలు తెలిపారు.

## ద రియల్ సోషల్ వర్కర్ సర్వర్ అహ్మద్

### అంబేద్కర్ సేవ అవార్డుకి ఎంపిక

### నల్లబెల్లి మండల కేంద్రంలో ఘన సన్మానం

### రూపాయలు 10 వేల క్యాష్ అవార్డు

### సేవా తత్పరునికి పలువురి అభినందనలు

*ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :*

నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణములో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా అశ్వరావుపేట లో సబ్మినిస్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వర్తించిన శ్రీరాముల శ్రీనివాస్ గారి గారు పోలీసుల అధికారుల వేధింపుల వల్ల ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. వీరి జ్ఞాపకార్థం శ్రీరాముల శ్రీనివాస్ మెమోరియల్ అవార్డుకు లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యక్రమాలలో గత 30 సంవత్సరాలుగా సమాజానికి సేవలందిస్తున్న గౌరవనీయులు ఎండి సర్వర్ అహ్మద్ గారిని ఈ అవార్డుకు ఎంపిక చేసి ఈరోజు అవార్డును ప్రధానం చేయడం జరిగింది. రూపాయలు పదివేల 116 నగదు పారితోష్కం మెమొంటో ఘనంగా పూలమాలతో షాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగపాణి మాట్లాడుతూ నల్లబెల్లి మండలం నారక పేట గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యలు అభ్యసించి అకాల మరణం పొందిన శ్రీరాముల శ్రీనివాస్ అందరికీ ఆదర్శం వారిని అందరూ పూర్తిగా తీసుకొని వారి యొక్క వారు చేసినటువంటి సేవలను మరిస్తూ ఉన్నతమైనటువంటి లక్ష్యంతో సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఉన్నత విలువలతో కూడినటువంటి సమాజం ఉద్భవించుటకు అందరు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి శ్రీనివాస్ గుప్తా టిఆర్ఎస్ నాయకులు ఊడుగుల ప్రవీణ్ మాజీ సర్పంచి నానబోయిన రాజారాం మాజీ సర్పంచులు కోటిలింగాచారి అమరేందర్ ప్రజా సంఘాల నాయకులు పరికి కోరనల్ గుబరాజు, బొట్ల నరేష్ సీనియర్ పాత్రికేయులు నల్లబెల్లి సాంబయ్య ఎక్స్ సర్పంచ్ గట్టు కుమారస్వామి కలం ఫౌండేషన్ సెక్రటరీ పెండ్యాల సలేందర్, అయ్యా గారు పోలోజు రాజమోళి, బీహెచ్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు



# కాటాపురం హైస్కూల్‌లో ముమ్మర్మంగా ఆటల పోటీలు

**సిఎం కప్పు గెలుపు కోసం**

**తలపడిన టీమ్‌లు**

**కబడ్డీ , ఖో.. ఖో, వాలీబాల్**

**క్రీడల నిర్వహణ**

**మండల వ్యాప్తంగా ఆ**

**కప్పుడు దక్కనుందో ...?**

**విద్యార్థుల పట్టుదలను**

**అభినందించిన హెడ్ మాస్టర్**

*తాడ్వాయి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:* మండలంలోని కాటాపురం హైస్కూల్‌లో సిఎం కప్పు కోసం ఆటల పోటీలు ముమ్మరంగా సాగుతున్నాయి. హెడ్ మాస్టర్ నుండి ఉపాధ్యాయులందరూ క్రీడలపైన దృష్టి పెట్టారు. అన్ని తరగతుల విద్యార్థులకు ఈ క్రీడలను నిర్వహిస్తున్నారు. ప్రధానంగా కబడ్డీ, వాలీబాల్, ఖో ..ఖో, బాలబాలికలు ఆటల్లో పోటీ పడ్డారు. ఈ ఆటలతో అందరూ బిజీగా ఉన్నారు. హైస్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలుగా నిలిస్తేనే మండల స్థాయి సీఎం కప్ దక్కుతుంది. మండలం పరిధిలోని ఎనిమిది హైస్కూల్స్‌లో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. కానీ కాటాపురం హైస్కూల్



విద్యార్థులు ఏ క్రీడల్లోను తీసిపోని విధంగా ఆడుతున్నారు. ఇప్పటికే వాలీబాల్ క్రీడలో జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో గెలుపొందారు. సిఎం కప్పు ఎలాగైనా గెలుపొందాలనే పట్టుదలతో ఉన్నారు. హైస్కూల్ హెడ్ మాస్టర్ క్రీడా కారులకు ఎంతో ధైర్యం చెప్పి ప్రోత్స హించారు. అంతే కాకుండా క్రీడా కారులు ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఖచ్చితంగా మండల స్థాయిలో గెలవాలని ఉపాధ్యాయ బృంధం ప్రోత్స హిస్తున్నారు. కాటాపుర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాయం మానేశ్వరరావు, మిగతా ఉ పాధ్యాయులు క్రీడా కారులను ప్రోత్స హిస్తున్నారు. కాటాపురం హైస్కూల్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడల్లో కూడా రాణిస్తున్నారు.

# ఏటూరునాగారం వార్త

## సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి,గతంలో సీఎం గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

*ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :*



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద ధర్నా చౌక్ యందు సమ్మె చేపట్టారు.సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ గత సంవత్సరం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తక్షణమే అమలు చేసి సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాలలో వెలుగు నింపాలని జేఏసీ జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 6వ తారీఖు నుండి 9వ తారీఖు వరకు జరగనున్న రిలే నిరాహార దీక్షలు పూర్తయ్యేంతవరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల ఈ నెల తొమ్మిదో తారీకు నుండి నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పొద్య,జిల్లా అసోసియేట్ సభ్యులు ఫెరోజ్, నాంపల్లి చిరంజీవి, ప్రవీణ్, రమేష్, సుబ్బారెడ్డి, అనీత, తిరుమల, మరియు కేజీబీవీ ఉద్యోగస్తులు, మండలాలలో పనిచేస్తున్న ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు,కంప్యూటర్ ఆపరేటర్లు, సీఆర్పీలు,ఐఆర్పీలు,పిటిఐలు మెసెంజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డలకు చేయూత ఏది.....?

**రోడ్లు నిర్మించకపోవడంతో**

**కాలినడకే శరణ్యం**

**పోచాపురం పరిధి గ్రామాలకు**

**రోడ్లు లేక అవస్థలు**

**అడవి గ్రామాల సమస్యలు**

**అరణ్య రోధనలే**

**కలెక్టర్ సారు .... మా**

**సమస్యలు అడియాశలేనా**

*తాడ్వాయి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:* అడవిలో దుర్భరంగా నివశిస్తున్న గిరిజనులకు ఆసరా ఏది అని ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రానికి దూరంగా 50 కిలోమీటర్ల దూరంలో విసిరి పారేసినట్లుగా, దట్టమైన అడవులు, గుట్టల్లో



ఉంటున్నారు. వస్ర నుండి కోడిసెల వరకు రోడ్డు ఉంది. అక్కడ నుండి పోచాపురం వరకు అడవిలో కంకర రాళ్ల తేలిన అధ్వాన్నంగా ఉన్న రోడ్డుపై వెళ్తున్నారు. వాగులు దాటి గుట్టల్లో నుండి నానా అవస్థలు పడుతూ పోచాపురం గుట్టుకు చేరుకుంటాము. అక్కడి నుండి మళ్లీ బొల్లెపల్లి, అల్లిగూడెం, నర్సాపురం గ్రామాలు ఉంటాయి. దశాబ్దాల కాలంగా రోడ్డు లేదు. ఏదో ఒక ఇంట్లో ద్విచక్రవాహనం ఉంటుంది. ఎవరింట్లోనైనా జ్వరాలు వస్తే కావడి కట్టి అందులో వేసి కాలినడకన పోచాపురం చేరుకుంటాము. ఈ లోగా వ్యాధి విషమించితే అడవిలోనే ప్రాణాలు పోవాల్సిందే. పోచాపురంలో ఇటీవల ఏర్పాటు చేసిన కంటైనర్ ఆ స్పత్రి కంటి తుడుపుగానే ఉంది. కోడిసెల వరకు కావడిలో మోసుకొని రోడ్డుకు చేరుకుంటాము. అక్కడి నుండి ఏదైనా వాహనంలో వస్రకు వెళ్తాము. ములుగు ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవాల్సి వస్తుంది. ఇటీవల ఇద్దరు లేక ముగ్గురు గర్భిణీ మహిళలు ములుగు వెళ్లారు. కొడిసెల ఆస్పత్రి ఉన్నప్పటికీ వైద్యం అందుబాటులో ఉన్నప్పటికీ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రోడ్ల నిర్మాణపనులకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అప్పుడే అడవుల్లో ఉంటున్న గిరిజనకులు చేయూతనిచ్చినవారవుతారని అన్నారు. మాకు మీరు ఏమీ చె య్యకపోయినా రోడ్లు నిర్మించి సరైన వైద్యం అందించేందుకు కంటైనర్,కొడిసెల ఆస్పత్రిని గిరిజనులకు వైద్యం చేసే విధంగా చూడాలని కోరుతున్నారు.

## నిబద్ధత కల అధికారిని కోల్పోయాం

**వాజేడు ఎస్సై హరీష్ సంతాప**

**సభలో వెంకటాపురం సి ఐ కుమార్**

*వాజేడు ప్రభాత వార్త*



ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి అకాల మరణం పొందిన వాజేడు ఎస్సై హరీష్ ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం ఆత్మీయ మిత్రులు వాజేడు మండల కేంద్రంలో అత్యంత ఘనంగా సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా వెంకటాపురం సిఐ బండారు కుమార్ మాట్లాడుతూ నిబద్ధత కల అధికారిని కొల్పోయామని అన్నారు. విధులపట్ల అంకిత భావం పనిచేసే వ్యక్తి మన మధ్య లేకపోవడం దురదృష్ట కరం అని అన్నారు. అంతకు ముందు హనుమాన్ సెంటర్ లో హరీష్ ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. పలువురు ఎస్సై హరీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం పలువురు మాట్లాడుతూ వాజేడు ఎస్సైగా విధులు నిర్వహించిన హరీష్ ప్రతి ఒక్కరికి దగ్గరగా ఉంటూ సలహాలు సూచనలు ఇస్తూ విధి నిర్వహణలో కూడా ఎంతో మేలుకో పనిచేసేవారని అలాంటి వ్యక్తి అకాల మరణం పొందడం పట్ల పలువురు దిగ్భ్రాంతికి గురయ్యారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్, వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, పాత్రికేయులు దావూద్,నాగారం మాజీ సర్పంచ్ ఆదినారాయణ,వాజేడు డిప్యూటీ తాసిల్దార్ రాహుల్ చంద్ర వర్మ, వైద్య అధికారి యోషిత, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సోమిడి నరసింహారావు, ఆర్.ఎం.పి వైద్యుల అధ్యక్షులు శంకర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు అశోక్, పాత్రికేయులు వేణు, సతీష్ వాజేడు వెంకటాపురం మండలాల మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయాలంటూ రాస్తారోకో

**అధికారులను**

**విమర్శించడం సరికాదు**

**మంత్రి సీతక్క ఇలాకాలో**

**అభివృద్ధికి దోకా లేదు**

**నర్సింగాపూర్, పట్వారిపల్లె**

**గ్రామాల రైతులు**

*ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :* ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్, పట్వారి పల్లె గ్రామాలకు చెందిన రైతులు తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కారు. ఈ మేరకు వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్లపాడు క్రాసు వద్ద రాస్తారోకో నిర్వహించి నినాదాలు చేశారు. ఇటీవల ఓ దినపత్రికలో వచ్చిన వార్తలు నిరుపేద రైతులమైన తమను బాధించాయని అన్నారు. నర్సింగాపూర్, పట్వారిపల్లె శివారులో ఉన్న 359 సర్వేనెంబర్ లో గల 961 ఎకరాల భూమిని గత 70 సంవత్సరాలుగా కాస్తులో ఉంటూ 1961 నుండి 2017 వరకు పట్టాలు కలిగి ఉన్నామని వారు స్పష్టం చేశారు. గతంలో వట్టా భూమిని దేవాదుల పైపులైన్ కింద నష్టపరిహారం కూడా చెల్లించాలని వారు పేర్కొన్నారు. పట్టా భూములను అసైన్మెంట్ భూమిగా దృవరించడం ఇట్టి విషయంపై గత ప్రభుత్వాన్ని వేడుకున్నప్పటికీ పట్టించుకోలేదని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లడంతో ఆమె స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడడం ఆమె చేసిన తప్పా అని వారు పేర్కొన్నారు. తమ సమస్యను అర్థం చేసుకున్న మంత్రి సీతక్క గత పాసుబుక్కులను పరిశీలన చేసి రైతులకు తగు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, మండల రెవెన్యూ అధికారులను ఆదేశించడంతో గత పది రోజుల క్రితం మూడు గ్రామాలలో మోకా మీద ఉన్న రైతులను గుర్తించి పరిశీలన చేశారు. ఈ విషయంలో రైతులకు న్యాయం చేసేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఓ దినపత్రికలో ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా వార్తలు ప్రచురితం చేసి అధికారుల మనోభావాలను దెబ్బతీశారని వారు అన్నారు. గత 65 సంవత్సరాలుగా కాస్తులో ఉండి కొనుగోలు చేసి పట్టాలు చేయించుకున్న భూములు తమ సొంతమని ఈ భూముల విషయంలో ఎవరు జోక్యం చేసుకున్న తాము సహించేది లేదని వారు తెలిపారు. తమకు న్యాయం చేయాలంటూ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ వెంకటాపురం ఎమ్మార్వో సదానందములు తీసుకుంటున్న చర్యలను ఎవరు అడ్డుకున్న కూడా తాము రోడ్డెక్కి తమ నిరసన వ్యక్తం చేస్తామని రైతులు తెలిపారు. రైతులు చేన్నోజు సూర్యనారాయణ, ఎర్రబెల్లి సుధాకర్ రావు, రెడ్డి ప్రసాద్, గణేష్, కొండం సంపత్ రెడ్డి, ఎల్లవేన రవి, తొలిచూరి ఊదలు పోరిక శ్యామల నాయక్, బండారి కొమురయ్య, యాదన్న, సాంబయ్య, పుణ్యమూర్తి, సంపత్, సాధు తిరుపతి, ఆవుల ఎర్రయ్య, రమణారెడ్డి, అల్లం ఓదెలు, కొమురయ్య, తాళ్లపల్లి సంపత్ రావులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# విప్ర బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి

## .పాల్గొన్న నగర మేయర్, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

జిడబ్ల్యుఎంసీ ఆధ్వర్యంలో బల్దియా పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంటలో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన విప్ర బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నుండి శనివారం రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. అంతకుముందు కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రిని వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎంఎల్ సి బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్



రెడ్డి, రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ ,డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీని కలిసిన జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

ఎన్హెచ్ఎం ఉద్యోగుల రాష్ట్రవ్యాప్తంగా 17, 541 ఈ రాష్ట్రంలో పనిచేస్తున్నారు ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్సేషన్ చేసి ప్రథమ చెల్లింపులు అమలు చేయాలని, అలాగే 9వ తేదీన అసెంబ్లీ సమావేశాలలో ఎన్



హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని శనివారం పోచమ్మ మైదాన్ వేణు రావు కాలనీ లోని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నివాసంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ మీ సమస్యలు నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మీకు తప్పకుండా న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, యువనేత మురళి, దామర కృష్ణ, కోఠి.. తదితరులు పాల్గొన్నారు..

## సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

### - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

దేవరుప్పుల, డిసెంబరు7 ప్రభాతవార్త :

గ్రామీణ క్రీడారంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. శనివారం దేవరుప్పుల మండలం చిన్నమడూరు



గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎంకప్ క్రీడా పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులతో మమేకమై కబడ్డీ ఆడి వారిలో మరింత స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించారు. అనంతరం మండలంలోని పెద్దమడూరు జీపీలో జరుగుతున్న ఇండ్ల సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్‌లో నమోదు చేసునతన్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్‌లైన్‌లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహిపాల్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారంలోకి రాగానే హామీలు అమలుచేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీదే

### - పేరు ఉండాలని గొడవలకు వస్తే తగినబుద్ధిచెబుతాం

### - జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే ఏడాదిగా ఒక్కోటి హామీలు అమలుచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన ప్రారంభమై ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గానికి చెందిన ఎనిమిది మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కునుంచి ర్యాలీగా చౌరస్తా వద్దకుచేరుకున్నారు. ఈసందర్భంగా చౌరస్తాలోని పోలీస్‌కంట్రోల్‌రూం పక్కన వేసిన ప్రజాపాలన విజయోత్సవ సభ సమావేశంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీలను ఏడాదిలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఐదేళ్ల సమయం ఉన్నా ఏడాదిలోనే అమలుచేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం, రూ.500లకు గ్యాస్ సిలిండర్, రుణమాఫీ హామీలు బీఆర్ఎస్ నాయకులకు కనిపించడంలేదా అనిప్రశ్నించారు. రాష్ట్రంలో రూ.20వేల కోట్లరుణమాఫీ జరిగిందని, సాంకేతిక కారణాలు తప్ప అందరికి రుణమాఫీ జరిగిందన్నారు. దొంగ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే నా పేరు ఉండాలని గొడవలకు వస్తే తగిన బుద్ధిచెబుతాం. ప్రోటోకాల్ సంగతి రేవంత్‌రెడ్డి చేసుకుంటాడు. ముందు దొంగ ఓట్లతో గెలిచావా లేదా అన్నసంగతిపై చర్చకు రావాలన్నారు. ఏ శిలాఫలకం దగ్గరకు వచ్చినా మా పార్టీ వారు అక్కడికి వస్తారు నీ ప్రోటోకాల్‌సంగతి చూస్తారని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ చేయలేని పనులను కాంగ్రెస్ పార్టీ చేస్తున్నందున ఓర్వలేకపోతున్నారని, కమిషన్లు రావడంలేదని కేటీఆర్, హరీష్‌రావు ఒకరిపై ఒకరు పడి ఏడుస్తున్నారని దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణలోని డబ్బు అంతాకూడా అమెరికా, దుబాయ్‌లో వ్యాపారాల్లో పెట్టారని ఆరోపించారు. అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ గడీల పాలన, దొరలను అంతమొందించిన ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. రైతురుణమాఫీ, రైతు భరోసాపై కాంగ్రెస్‌ను బీఆర్ఎస్‌పార్టీ బదనాం చేస్తుందని, రాష్ట్రంలో ఇప్పటివరకు తొంభైశాతం రుణమాఫీ చేశామన్నారు. వందల ఎకరాలు ఉన్న మాజీ మంత్రి మల్లారెడ్డి, కేటీఆర్ లాంటి దొంగలకు కూడా రైతుబంధు ఇవ్వలా అని ప్రశ్నించారు. పేదలన్నా, బలహీనవర్గాలు అన్నా బీఆర్ఎస్ పార్టీకి చిన్నచూపు అని, కేసీఆర్ సీఎంగా ఏ ఒక్కరోజు కూడా బయటకు రాలేదని, దోపిడీ దొంగలందరిని కూడా తొందరలోనే జైల్‌లో కూర్చోబెట్టే రోజు వస్తదన్నారు. ఎనిమిదిలక్షల కోట్లు అప్పులుచేసి పోయిన కేసీఆర్ పేరు చరిత్రలో వినబడకుండా చేస్తామన్నారు. ప్రజల బతుకుల్లో వెలుగులు నిండాలని రాష్ట్రాన్ని ఇస్తే కేసీఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు. కేసీఆర్ ఇంట్లో పడుకుని జీ హుజూర్ అన్నవారికి ఏదిపడితే అది రాసి ఇచ్చిన ఘనత వారిదని ఆరోపించారు. మచ్చలేని మంచి చెడులను చూసే నాయకుడిని కాపాడుకోవాలని, కొమ్మూరికి సముచిత గౌరవం తప్పకుండా దక్కుతుందన్నారు. ఇంకా నాలుగేళ్లలో చేయాల్సిన పనులుచాలా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, డా.రాజమౌళి, లకావత్ లక్ష్మీనారాయణ, మార్కెట్‌కమిటీచైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర ఎస్సీ సెల్ అధ్యక్షులు గనిపాక మహేందర్, వంగాల కళ్యాణి, రామ్‌చందర్, జక్కుల అనిత వేణు, మంత్రి సుమలత శ్రీశైలం, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, లింగాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు

జనగామ కల్చరల్, డిసెంబరు7 ప్రభాతవార్త :

జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి కార్యక్రమంలో భాగంగా ఆలయంలోని లక్ష్మీనారాయణ మూర్తికి తులసి మాల తులసి అర్చన పుష్పాం ్రనతోపాటు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి



వేడుకలను పుర స్కరించుకొని సహస్ర పుష్పార్చన అభిషేకాలు, వడమాల కార్య కమాలను ఘనంగా నిర్వ హిం చారు. ఈకార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను తీసుకున్నారు.

# చెప్పింది చేశాం ఏడాదిలోనే పలు సంక్షేమ పథకాలు.అమలు..

**. మండలాన్ని అభివృద్ధి దశలో్నమత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు ..**

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు.ఇంద్రసేనారెడ్డి**

ప్రభాత వార్త ఎల్క్తతుర్తి

ఏడాది లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేసి చూపించామని టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల చెయ్యని ఒక ఏడాదిలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని రైతులకు కూలీలకు నిరుద్యోగులకు అన్ని రకాలుగా సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగాలను కూడా చేసి చూపించామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఓ గార్డెన్ లో కాంగ్రెస్ విజయోత్సవ సభ జరుపుకొని కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకొనీ బైకు ర్యాలీ నిర్వహించి బానసంచ పేలిచారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ తీసుకొని ఎలుకతుర్తి తోపాటు ఏడు మండలాల్లో పలు అభివృద్ధి పనులను చేపట్టారని తెలిపారు. మూడు జిల్లాల సరిహద్దు మండలం ఎలుకతుర్తిని అగ్రభాగంలో నిలిపేందుకుగాను బస్టాండ్ కూడలి వద్ద సుందరీ కరణ కు పనులకు ఒక కోటి 53 లక్షలు, మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో మూడు కోట్ల 25 లక్షలతో జూనియర్ కాలేజ్ నిర్మాణం, పలు సంక్షేమ పథకాలు అందించి రెండు లక్షల రుణమాఫీ.చేసామని ఆరు హామీలలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంటు సప్లై ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ చెల్లించామన్నారు నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు,కూడా అందిస్తామని ఇస్తున్నమని. హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు 40 శాతం పెంచామన్నారు. ఈ సందర్భంగా అన్నారు యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా అంబాల శ్రీకాంత్. శాలూవా తో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు ఇంద్రసేన రెడ్డి వారితో పాటు దాట్ల ప్రవీణ్ ఎర్రోళ్ల చైతన్య సాహు ఈర భీమ్ రాజ్ మని కిరణ్ మొదలగు వారు యూత్ నాయకులకు శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సుకినే సంతాజి, ప్రధాన నాయకులు గోలి రాజేశ్వరరావు, యాదగిరి గౌడ్, కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ శనిగర వెంకటేష్,గొర్రె మహేందర్ డాక్టర్ రమేష్ బాబు గూటం జోగిరెడ్డి దూలం ప్రభాకర్, సాత్తూరి ప్రభాకర్ రమేష్ రవీందర్ పాల్గొన్నారు.



# చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**సిఎం కప్ కు క్రీడాలకు పలు పాఠశాల భాల బాలికలు హాజరు..**

**ఎంఈఓ సత్యనారాయణ**

ుప్రభాత వార్త ఎల్క్తతుర్తి

శనివారం సీఎం కప్ గ్రామస్థాయి పోటీలు స్థానిక కార్మల్ పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు . గ్రామస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఎంపిక చేసి ఈనెల 10 11వ తేదీలో ఎలకతుర్తిలోని కార్మెల్ పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిలో వెలగాలని సూచించారు. మండల కేంద్రంలో గ్రామాలలో నీ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు చెందిన దాదాపు 700 మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొన్నారనీ అలాగే మండలంలోని 19 గ్రామాలలో సీఎం కప్ గ్రామస్థాయి పోటీలను నిర్వహించినట్టు ఆయన తెలిపారు. విజేతల కు బహుమతులు అందజేత... గ్రామస్థాయి విజేతలకు ఎంఈఓ అందించారు విజేతలకు వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ ఎలకతుర్తి, ద్వితీయ స్థానం జిపి ఎలుకతుర్తి , బాలికల విభాగంలో ప్రథమ స్థానం టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎలుకతుర్తి, ద్వితీయ



సెయింట్ థామస్ హై స్కూల్ సాధించగా, కబడ్డీ బాలుర విభాగంలో ప్రథమ స్థానం జి పి ఎల్కతుర్తి,ద్వితీయ స్థానం మోడల్ స్కూల్ , బాలికల విభాగంలో ప్రథమ స్థానం టీఎస్ డబ్ల్యూ ద్వితీయ స్థానం కార్మెల్ హై స్కూల్ , ఖో ఖో బాలుర విభాగంలో ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ ఎలుకతుర్తి, ద్వితీయ స్థానం మోడల్ పాఠశాల , బాలికల విభాగంలో ప్రథమ స్థానం టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎలకతుర్తి, ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ స్థానిక పాఠశాల విద్యార్థులు విజయం సాధించారని తెలిపారు. విజేతలకు శీలం మల్లేశం మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ ఎల్కతుర్తి వారి ఆధ్వర్యంలో అతడి కుమారుడు శీలం అనిల్ కుమార్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవిబాబు , ఎంపీడీవో ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ పెరుమాండ్ల వెంకట్, కార్యదర్శి శ్రీనివాస్, పీ డీ, పీఈటీలు తాళ్లపల్లి రాముడు, శ్రీకాంత్, తిరుపతి, ప్రభావతి, కిరణ్, మోనిక, స్వరూప పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా పాలన విజయోత్సవం

**సేవా భావం ఉన్న నాయకుల్ని గెలిపించండి:**

**రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ**

భీమదేవరపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముల్కనూర్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద విజయోత్సవ నృత్యాలు కార్యకర్తలు నాయకులు హుషారుగా పాల్గొని ర్యాలీతో ప్రైవేట్ హాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో అన్ని పదవులు ఏకగ్రీవం కావాలని కార్యకర్తలను కోరారు. అన్ని గ్రామాల్లో ఉన్న గ్రామ కమిటీలు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక ఎన్నికల్లో సేవా భావం ఉన్న నాయకులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ మాజీ వైస్ ఎంపీపీ మాడుగుల ఏ్రజా మాజీ ఉపసర్పంచ్ కొలు గురి రాజు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఊస కోయిల ప్రకాష్ కొత్తకొండ దేవస్థాన మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా భీమ్ రెడ్డి ఆదరి రవి గజ్జల సురేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ పోగుల శ్రీకాంత్ మహిళా నాయకురాలు చిదురాల స్వరూప బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాదపాక శారద బొక్కల స్రవంతి కవ్వం పల్లి స్వర్ణలత శ్రావణ్ కిషోర్ నరేందర్ గౌడ్ మాచర్ల సదానందం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# వరంగల్ వార్త

## ప్రజా పాలన విజోత్సవాలకు శుభాకాంక్షలు

భీమదేవరపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాలకు జేఏసీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రోజున మండల జేఏసీ నాయకులు



ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కవ్వం లక్ష్మీనారాయణ డ్యాగాల సారయ్య హాజరై సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణాలు అర్పించిన అమరవీరులకు పోరాడిన ఉద్యమకారులకు జైలు పాలైన ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు హామీ నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు నిర్బంధ నిర్లక్ష్య ప్రజాపాలనతో విసిగిపోయిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్న ప్రభాకర్ నిర్మాణాత్మకంగా అభివృద్ధికై బీమ్ కళ్యాణమండపం ఏర్పాటు చేయాలని., రోడ్డు విస్తరణలో అంబేద్కర్ విగ్రహం తొలగిం చకుండా జంక్షన్ ఏర్పాటు చేయాలని అమరవీరుల స్థూపం తొలగించకుండా చూడాలని కోరారు. పల్లె పల్లకి చేరిన డ్రగ్స్ మాఫియా గంజాయి వాడకాన్ని అరికట్టాలని భవిష్యత్తు యువతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరార చె ప్యాలప్రభాకర్, ప్రకాష్ రేణిగుంట్ల బిక్షపతి మాట్ల వెంకటస్వామి బేరి యాదగిరి ఉమామహేశ్వర్ గోపాల్ రెడ్డి డాక్టర్ ఏదిలాపురం తిరుపతి శంకర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## ముల్కనూరు బ్యాంకుకు నేషనల్ అవార్డు

భీమదేవరపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త:

ముల్కనూర్ వ్యవసాయ బ్యాంకుకు నేషనల్ అవార్డు దక్కింది. శనివారం రోజున ముల్కనూరు వ్యవసాయ బ్యాంకు సహకార సంఘం లో విశేష కృషి చేసినందుకు గాను పంజాబ్ లోని అమృత్సర్లో జరుగునున్న 8 వ జాతీయ మహాసభ సహకార భారతి మొదటి వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన మహాదేవ్ హరి ఉపా ఖ్య అన్నా సాహెబ్ గాడ్ బోలే జి స్మారకార్థం ప్రతి ఏడాది జాతీయ సదస్సులో ప్రత్యేక అవార్డు ఈ సంవత్సరం బ్యాంకుకు ఇఫ్కో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎమ్మెస్ అవస్థ చేతుల మీదుగా మాజీ ఎమ్మెల్యే ముల్కనూర్ బ్యాంక్ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో భారత దేశ నలుమూలల నుండి బాధ్యతాయుతమైన 2500 మంది ప్రముఖులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు రూ.4.19లక్షలు

**బచ్చన్నపేట, డిసెంబరు7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గ్రామాలలో 2023-24సంవత్సరంలో జరిగిన జాతీయ ఉపాధిహామీ పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత పదిరోజులుగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామాలలో జరిగిన ఉపాధిహామీ పనులను పరిశీలించి నివేదికను అందచేయడంతో అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్ ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఉపాధిహామీ పనుల్లో రూ.4లక్షలు 19వేల 347లు అవకతవకలు జరిగినట్లు తెలిపారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి... ఆలీంపూర్ గ్రామంలో కంప్యూటర్ ఆపరేటర్ రూ.1658, పంచాయతీ కార్యదర్శి రూ.1వేయి, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.8580 మొత్తం 11,239, బచ్చన్నపేట గ్రామంలో ఈసీ రూ.7,875 టెక్నికల్ అసిస్టెంట్ రూ.13,520, పంచాయతీ కార్యదర్శి రూ.1,177, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.2,015, మొత్తం 24,587, బండనాగారం నరగామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.1021, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.3824, మొత్తం 3935, బసిరెడ్డిపల్లిలో ఈసీ రూ.300, టెక్నికల్ అసిస్టెంట్ రూ.5,196, పంచాయతీ కార్యదర్శి రూ.2379, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.2380 మొత్తం రూ.10,255, బొనకల్లు గ్రామంలో ఈసీ రూ.1వేయి, టెక్నికల్ అసిస్టెంట్ రూ.1వేయి, పంచాయతీ కార్యదర్శి రూ.1వేయి, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.306 మొత్తం రూ.3306, చిన్నరామచర్ల గ్రామంలో ఈసీ రూ.3332, టెక్నికల్ అసిస్టెంట్ రూ.6687, పంచాయతీ కార్యదర్శి రూ.4159, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.834, మొత్తం రూ.15,012, దబ్బగుంటపల్లి గ్రామంలో పీల్డ్ అసిస్టెంటన రూ.816, మొత్తం రూ.816, గంగాపూర్‌లో



ఫీల్డ్ అసిస్టెంట్ రూ.514, మొత్తం రూ.514, గోపాల్‌నగర్ గ్రామంలో ఈసీ రూ.1294, టెక్నికల్ అసిస్టెంట్ రూ.1415, పంచాయతి కార్యదర్శి రూ.5725, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.5725 మొత్తం 14,139, ఇటుకాలపల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.1వేయి, కంప్యూటర్ ఆపరేటర్ రూ.2035, పంచాయతీ కార్యదర్శి రూ.4274, మొత్తం 7,309, కేసిరెడ్డిపల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.1787, కంప్యూటర్ ఆపరేటర్ 337, పంచాయతీ కార్యదర్శి రూ.1500, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.986, మొత్తం 4610, కొడ్వటూరులో ఈసీ రూ.587, టెక్నికల్ అసిస్టెంట్ 587, ఫీల్డ్ అసిస్టెంట్ 239, ఇతరులు 1382, మొత్తం 15,394, కొన్నెగ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ రూ.1602, మొత్తం 1602, లక్ష్మాపూర్ గ్రామంలో కంప్యూటర్ ఆపరేటర్ రూ.4274, పంచాయతీ కార్యదర్శి రూ.500, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.43,491, మొత్తం రూ.48,265, లింగంపల్లి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ రూ.1862, మొత్తం రూ.1862, మన్‌సాన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి రూ.1176, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.14,5409, ఇతరులు 6232, మొత్తం 152817, నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఈసీ రూ.1వేయి, టెక్నికల్ అసిస్టెంట్ రూ.2904, పంచాయతీ కార్యదర్శి రూ.500, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.1606, మొత్తం 6070, నారాయణపూర్ గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.400, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.1879, మొత్తం రూ.2279, పడమటికేశ్వాపూర్‌లో టెక్నికల్ అసిస్టెంట్ రూ.2వేలు, కంప్యూటర్ ఆపరేటర్ రూ.600, పంచాయతీ కార్యదర్శి రూ.2200, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.5032, ఇతరులు రూ.7648, మొత్తం 17480, పంచాయతీ కార్యదర్శి రూ.2200, ఫీల్డ్ అసిస్టెంట్‌రూ.5032, ఇతరులు 7648 మొత్తం 17480, పోచన్నపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రూ.1543, మొత్తం 1543, రామచంద్రాపూర్ గ్రామంలో ఈసీ రూ.5040, టెక్నికల్ అసిస్టెంట్‌రూ.7089, కంప్యూటర్ ఆపరేటర్ రూ.7736, పంచాయతీ కార్యదర్శి రూ.500, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.2849, ఇతరులు 18,217 మొత్తం రూ.41,131, సాల్వాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రూ.2947, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.5571, మొత్తం 8518, తమ్మడపల్లి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.2498, కంప్యూటర్ ఆపరేటర్ 2236, పంచాయతీ కార్యదర్శి రూ.1500, ఫీల్డ్ అసిస్టెంట్ రూ.1500, మొత్తం 7734, వీఎస్ఆర్ నగర్ గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.8102, కంప్యూటర్‌ఆపరేటర్ రూ.8103, మొత్తం 16,205 కాగా, మండల మొత్తం రూ.4, 19,347 చేయగా ఉపాధి పనుల్లోరికార్డులు సరిగా నిర్వహించినందున ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు పంచాయతీ కార్యదర్శులకు జరిమానా రూ.4,19, 347, పనులలో అవకతవకలు జరగడంతో 4,19, 347 రూపాయలు రికవరి చేయడం జరుగుతుందని, వీరితోపాటు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్ తెలిపారు.

## జనగామ పట్టణ గోపా అధ్యక్షునిగా రామకృష్ణ

**జనగామ టౌన్, డిసెంబరు7 ప్రభాతవార్త :**



జనగామ పట్టణంలో నూతన గోపా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జనగామ పట్టణ గోపా అధ్యక్షునిగా ప్రస్తుత అధ్యక్షుడు గునిగంటి రామకృష్ణ మలిసారి ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా బొల్లెపల్లి విశ్వనాథ్ గౌడ్, కోతి విజయ్‌కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కక్కర్ల శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా కన్నా శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శులుగా పాముకుంట్ల కిరణ్ గౌడ్, అనంతుల అనిల్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పాముకుంట్ల సుధాకర్‌గౌడ్, సుధగాని విజయ్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా రంగు సుధాకర్‌గౌడ్, గైకోటి రాజ్‌గౌడ్, కళ్లెపు వీరేష్‌గౌడ్, పరకాల శ్రీనివాస్‌గౌడ్, మేడిపల్లి కృష్ణగౌడ్ ఎన్నికయ్యారు.

## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్

**బచ్చన్నపేట, డిసెంబరు7 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన చల్ల ప్రమీల అనారోగ్యంతో ఆర్వీఎం ఆస్పత్రిలో చేరిన విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్ ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయంను కోడూరు శివకుమార్‌గౌడ్ అందచేశారు. ఈసందర్భంగా బాధితురాలు ప్రమీలతోపాటు వారి కుటుంబ సభ్యులకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మల్గా సిద్దిరాములు, చెవిటి శ్రీకాంత్, కుందారపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశం

**కోల్ బెల్ట్, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

హైదరాబాద్ లో శనివారం నారాయణగూడ లోని ఐ ఎన్ టి యు సి ఆఫీస్ లో సెక్రటరీ జనరల్ మరియు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవ రెడ్డి మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు సత్యజీత్ రెడ్డి , భూపాలపల్లి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ. వచ్చే సింగరేణి యూనియన్ ఎన్నికల్లో 11 గాను 11 ఏరియా లు గెలిచేలా సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయత్వంలో ఇప్పటి నుండే కార్యాచరణ మొదలు పెట్టామని, ఇందులో భాగంగా నూతన ఉద్యోగ కల్పన డిపెండెంట్ ఉద్యోగుల వయో పరిమితి 35 నుండి 40 పెంచమని, అంతే కాకుండా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు 5000 లాభాల బోనస్ ఇప్పించామని, అంతే కాకుండా త్వరలోనే కార్మికుల సొంత ఇంటి కల, పెర్క్స్, ఐటీ మాఫీ వంటి వాటి అమలు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రటరీ పసునూటీ రాజేందర్ , సెంట్రల్ మీడియా ఇంచార్జ్ వేణుగోపాల్ యాదవ్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు మాద్దినేని శేషారత్నం , నాయకులు చెరాలు , సదయ్య, రమేష్, రత్నం సమ్మిరెడ్డి, కె.నర్సింగ రావు, ఎం. సంపత్, సంపత్, శంకర్ రెడ్డి, గడిపే చక్రపాణి , బి. వెంకటేశ్వర్లు కె.రాజిరెడ్డి , ఎం. సమ్మిరెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.








## మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా కుమారస్వామి

**బచ్చన్నపేట, డిసెంబరు7 ప్రభాతవార్త :**



మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా కుమారస్వామి ని నియమిస్తూ మహాజన సోషలిస్టు జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ పాకాల కుమారస్వామికి నియామక పత్రాన్ని అందచేశారు. పాకాల కుమారస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పచెప్పినటువంటి పదవికి న్యాయం చేస్తానని మందకృష్ణ మాదిగ తీసుకున్నటువంటి ఏ నిర్ణయంపైన కట్టుబడి పనిచేస్తారని మహాజన సోషలిస్టు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని కృష్ణమాదిగ నాయకత్వంలో నాకు ఇచ్చిన బాధ్యతలను కృష్ణ మాదిగ ఇచ్చిన ఏ పిలుపునైనా తూచ తప్పకుండా నా బాధ్యతను జాతికోసం నెరవేరుస్తానని జాతి ఆశయంకోసం అభ్యున్నతికోసం ఏబీసీడీ వర్గీకరణ సాధనకోసం కృషి చేస్తానని, నా ఎన్నికకు సహకరించినటువంటి ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు మంజూరు పట్ల కొమ్మూరికి కృతజ్ఞతలు

**తరిగొప్పుల, డిసెంబరు7 ప్రభాతవార్త :**



గత కొన్నేళ్లుగా అభివృద్ధి లేని గ్రామాలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే నోచుకున్నాయని, అభివృద్ధి అనేది కేవలం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మండల సీనియర్ నాయకుడు గోరంతల వీరన్న అన్నారు. అక్కరాజుపల్లి గ్రామం నుంచి అమ్మాపురం వరకు రోడ్డు మంజూరు చేయించినందుకు గాను కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## అమ్మబాయి ఉప్పలమ్మ దేవాలయంలో ప్రత్యేకపూజలు

**జనగామ టౌన్, డిసెంబరు7 ప్రభాతవార్త :**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీనుంచి 9వ తేదీవరకు అమ్మబాయి ఉప్పలమ్మ దేవాలయంలో ఆలయ ఈఓ రాములు ఆధ్వర్యంలో ఆలయ పూజారి వారణాసి పవన్‌శర్మ ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా శనివారం మహన్యాస రుద్రాభిషేకంతోపాటు సుబ్రహ్మణ్యషష్టి సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో సర్వ మానవాళికి సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తూ ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు ప్రత్యేకపూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# హమాలీల కూలీరేట్లను పెంచాలి

నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐఎఫ్‌టియు (న్యూ) అనుబంధం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో శనివారం నర్సంపేటలోని ఆర్డీవో కార్యాలయం ముందు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీరేట్ల పెంచాలని, అలాగే రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేదించాలని తదితర డిమాండ్లతో కార్మికులతో ధర్నా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోడెం మల్లేశం హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత సామ్రాజ్యవాద బహుళ జాతి



కంపెనీలతో కుమ్మక్కై దేశంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న 44రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను తీసుకురావడం జరిగిందన్నారు. దీని ఫలితంగా కార్మికుల శ్రమను కారు చౌకగా పెట్టుబడిదారి వర్గాలకు దోచి పెట్టుటకు బిజెపి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. మరోవైపు మతతత్వాన్ని హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పేద ప్రజల మధ్యల కులమతాలను రెచ్చగొట్టి వైరుద్యాలను సృష్టిస్తూ నిరంతరం స్వేచ్ఛగా దోపిడి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు పాలకవార్గలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి ప్రజలపైన పన్నుల భారాన్ని మోపుతున్నారన్నారు. కావుక కార్మిక వర్గం రైతాంగాం సంఘటితంగా ఉండి ఈ దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, అధ్యక్షులు బొర్ర ఆనంద్, జిల్లా నాయకులు రాంచందర్, అశోక్ వీరన్న, అనిల్, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రొట్టె శ్రీనివాస్, చింతం యాకన్న, మంద మల్లన్న, శ్రీనివాస్, జనార్ధన్, శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీర దారుఢ్యం పెరుగుతుంది: ఎంపీడీవో

నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

క్రీడలతో శారీర దారుడ్యం పెరగడంతో పాటు క్రమశిక్షణ అలవాటవుతోందని ఎంపీడీవో శ్రీనివాస్ రావు అన్నారు. మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం గ్రామీణ సీఎం కప్ క్రీడలు నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంపీడివో శ్రీనివాస్‌రావు పాల్గొని క్రీడలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతో పాటు క్రీడానైపుణ్యం పెంపొందించుటకు ప్రభుత్వం క్రీడాకారులను గుర్తించి క్రీడాలను జరుపడం జరుగుతుందన్నారు .గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రాస్థాయిలో



నిర్వహిస్తున్నారు. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలోనీ క్రీడాకారులు ఒలంపిక్ స్థాయిలో రాణించడానికి క్రీడలు దోహద పడుతాయన్నారు. క్రీడాకారులు ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యం చేరాలన్నారు. ఈ క్రీడాలలో కమ్మపల్లి, చంద్రయపల్లి, దాసరిపల్లి, రాజేశ్వర్‌రావ్‌పల్లి, సీతారామ్ తండా గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొని కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలు ఆడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు జె. భిక్షపతి, ఎస్‌కే. సర్ధార్, వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు, కర్ణాకర్, శ్రీలత, సంధ్య, సూర్యం, కార్యదర్శులు మహేష్‌లతో ఆయా గ్రామాల కార్యదర్శులు, ఉపాధ్యాయులు దార గణేష్, వాణి, జ్యోతి, కవిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో వెనుకబడ్డ నర్సంపేట

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉన్న నర్సంపేట సంవత్సర కాలంలో వెనుకబడిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీల అమలులో విఫలమైనందున నర్సంపేట సిటిజన్ క్లబ్‌లో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కోసం మార్పు కోసం నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో స్థానిక ఎమ్మెల్యే సఖ్యత లేనట్లు నటిస్తూ చీకటి ఒప్పందాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఆరు గ్యారంటీలు 420 హామీల అమలుకు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు దిక్కు ఎవరన్నారు. అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించిందన్నారు. నర్సంపేటలో అభివృద్ధి



సంక్షేమం ఆగిపోయిందని అవినీతి అక్రమాలతో పాటు పోలీస్ రాజ్యమే నడుస్తుందన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఓదార్చిన నాయకుడే లేడన్నారు. గతంలో పంట నష్టపరిహారం పెరిగితే ముఖ్యమంత్రిని తీసుకొచ్చి రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తే తనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. దొంగ జీవోలు తెచ్చానంటూ అబద్దపు ప్రచారాలు చేయడం సరికాదన్నారు. మున్సిపాలిటి అభివృద్ధికి నిధులు మంజూరి చేస్తే కాంట్రాక్టు సంస్థతో పనులు చేపిస్తున్నారన్నారు. గిరిజన ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే తండాల రోడ్లను రద్దు చేస్తూ స్వయంగా ప్రభుత్వానికి లేఖ రాయడం దురదృష్టకరమన్నారు. టిఆర్ఎస్ పాలనలో తాను మెడికల్ కళాశాలను నర్సంపేటకు మంజూరి చేయిస్తే ప్రారంభోత్సవానికి పిలువాల్సి ఉండగా పోలీసులతో హౌజ్ అరెస్టు చేసించారన్నారు. కళాశాల నిర్మాణానికి 20 ఎకరాల స్థలం ఇచ్చిన దాతను విస్మరించడం సిగ్గు చేటన్నారు. డివిజన్ అభివృద్ధికి వందల కోట్ల నిధులు తెస్తే ప్రస్తుత ఎమ్మెల్యే ఒక్కరోజైన పలు శాఖలతో సమీక్షా సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ఏడాది ఓపిక పట్టామని ఇక నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై సమరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం తెలుగుతల్లి విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఆర్ఎస్ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, జడ్పి మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నాయకులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిళి, సారంగపాణి, మచ్చిక నర్సయ్యగౌడ్, బాల్నె వెంకన్న, గోనె యువరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముగ్ధంపురంలో ఉచిత వైద్య శిబిరం

చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని ముగ్ధంపురం గ్రామంలో జయముకి ఫార్మసీ కళాశాల మెడికవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో గ్రామస్తులకు బీపీ, బిఎంటి, ఈసీజీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే రోగులకు వ్యాధులపై సలహాలు సూచనలు అందించారు. జయముకి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాసుదేవ్ మూర్తి




మాట్లాడుతూ ఇలాంటి క్యాంపులలో పాల్గొడం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు విషయపరిజ్ఞానం పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. ఈ శిబిరంలో పంచాయతీ కార్యదర్శి రమ్య, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ డిఎంఓ చార్లీన, మార్కెటింగ్ పిఆర్ఓ సందీప్, నర్సింగ్ స్టాఫ్ కళ్యాణి, జ్యోతి, నీలవేణి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## నర్సంపేట పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



శాంతియుతంగా ఆటోల బంద్ కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్‌పై అనుచితంగా ప్రవర్తించిన నర్సంపేట పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తాడు జిల్లా నాయకుడు మోడెం విద్యాసాగర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆటోల బంద్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆటో కార్మికులను కలిసి బంద్‌కు సహకరించాలని కోరుతున్న క్రమంలో స్థానిక పోలీసులు నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన యాకయ్య అనే ఆటో కార్మికున్ని అసభ్య పదజాలంతో భూతులు తిడుతూ అతని ఆటోతో సహా మిగతా ఆటో కార్మికులను పోలీస్టేషన్‌కు తీసుకెళ్లి బెదిరింపులకు గురిచేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల ముందు రేవంత్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు తాడు ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు.

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్న పాఠశాలలో శనివారం సీఎంకప్ క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవం అనంతరం స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనే ఎంతో మంది ప్రతిభవంతులైన క్రీడాకారులు ఉంటారన్నారు. అలాంటి వారు ఈ క్రీడా పోటీలను వినియోగించుకోవాలన్నారు. క్రీడలతో శారీరక, మానసిక, ఉల్లాసమే కాక ఐక్యమత్యాన్ని చాటుతాయన్నారు. ప్రతి పాఠశాలలో ఒక పిరియెడ్ క్రీడలకు ఉంటుందన్నారు. మొబైల్ ఫోన్లు, టీవీలకు పరిమితం కాకుండా విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. ఇంతకు మందు విద్యార్థులు చేపట్టిన యోగసనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, పాఠశాల హెచ్‌ఎం జయ, కళాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషుమియా, పరికి మదు, అమ్మ ఆదర్శకమిటి చైర్మన్ చింతకింది సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు వీరగోని స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం విద్యార్థులకు ఆరోగ్య రక్ష

చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

చిన్నారులకు అందించే పౌష్టికాహారం వారికి ఆరోగ్య రక్షణగా ఉంటుందని అంగన్‌వాడి టీచర్ మేడి సరోజన అన్నారు. చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాలోని అంగన్‌వాడి కేంద్రంలో శనివారం అన్నప్రసాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన చేసిన అనంతరం అంగన్‌వాడి టీచర్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చిరు ప్రాయంలోనే వారిని జాగ్రత్తగా చూసుకుంటే ఆరోగ్యవంతులుగా ఎదుగుతారన్నారు. అంగన్‌వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య కాంతమ్మ, మూడు ఈరమ్మ, గుగులోతు మానస, భూక్య రాణి, రమ్యశ్రీ, స్వాతి, పావని, భూక్య సువర్ణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**ఏడాదిలో అనేక సంక్షేమ పథకాల అమలు**

**నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కేటాయింపు**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర**

*భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం ఏడాదికాలంగా ప్రజా సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల మధ్యనే ఉంటూ అమలు చేయడం జరిగిందని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం ప్రజా విజయోత్సవాలను జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏడాది కాలంలో భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై భూపాలపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి హాజరుకాగా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా గెలిచి ఏడాది కాలం గడించిందని, దీనికి భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నికల ముందు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ఏడాది కాలంలో ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు



వెల్లడించారు. గాంధీనగర్ గుట్టపై ఉన్న భూమిని లీజ్ కు తీసుకుంటే దాన్ని క్యాన్సిల్ చేయించి, సుమారు రూ.3 కోట్ల తో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. మైలారం గుట్టపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని, భూపాలపల్లిలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజిని ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకల స్థాయికి పెంచడం జరిగిందని, ప్రభుత్వ వైద్య కాలేజీలో పలు విభాగాల్లో 36 వైద్య, మరో 40 వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 203 నర్సింగ్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని, సింగరేణి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా సింగరేణి ఏరియా హాస్పిటల్ లో రూ.3 కోట్లతో సిటి స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నూతన మండలాలైనా టేకుమట్ల, కొత్తపల్లిగోరి మండలాలల్లో రూ.6 కోట్లతో ఎమ్మార్వో, ఎంపీడీవో నూతన భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, బుద్దారం నుండి కొడవటంచ గ్రామానికి రూ.50 కోట్లతో డబుల్ రోడ్డు మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రూ.18 కోట్లతో గణపురం మండల కేంద్రంలో నాలుగు వరుసల రోడ్డు మరియు సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, నియోజకవర్గంలో ఎస్ డి ఎఫ్ నిధులు రూ.10 కోట్లతో అన్ని గ్రామాలల్లో కమ్యూనిటీ హాల్స్, మహిళా సమాఖ్య భవనాలు ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని వివరించారు. ఏంఆర్ఆర్ నిధుల నుండి రూ.50 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, కొడవటంచ ఆలయ అభివృద్ధికి రూ.12.15 కోట్ల నిధులు కేటాయించడం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రకటించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు సిరుప అనిల్, దాట్ల శ్రీనివాస్ , కురుమల శ్రీనివాస్ , ముంజాల రవీందర్ కాంగ్రెస్ నాయకులు చల్లూరి మధు , అప్పం కిషన్ , ఇస్లావత్ దేవన్ ,కేతరాజు సాంబమూర్తి ,పిప్పాల రాజేందర్ , పెరుమాళ్ళ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం

*టేకుమట్ల డిసెంబర్ 06 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర గ్రేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ రైతు ప్రకాష్ రెడ్డి. హాజరుగా, ఈ విజయోత్స సభలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని శాలలతో ఘన స్వాగతం పలికారు, టేకుమట్ల కాంగ్రెస్ మండల నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం గడిచిందని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన సంవత్స రకాలంలో టేకుమట్ల రాఘవరెడ్డి పేట బ్రిడ్జి పునర్నిర్మానానికి నాలుగు కోట్ల 70 లక్షలు



మంజూరు చేశానని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ దేయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయం శాఖ సంఘాల ద్వారా అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా స్వయం శాఖ సంఘాల కు భవన నిర్వాణ కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని టేకుమట్ల మండల కేంద్రంలో మహిళ సమైక్య భవన నిర్మాణం కోసం 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని అన్నారు. నూతనముగా ఏర్పడిన టేకుమట్ల మండలానికి తాసిల్దార్, ఎంపీడీవో నూతన భవన నిర్మాణ పనులకు 6 కోట్లతో శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని 24 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే విజయలక్ష్మి ,ఎంపీడీవో పనస అనిత, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కట్టంగూరి రామ్ నరసింహ రెడ్డి, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మూత రాజమోళి, మ్నాధ కొమురయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ లింగంపల్లి కిరణ్ రావు, కనుమరుల సంపత్, మాజీ ఎంపీటీసీ సంగీ రవి, ఐకెపి సీసీలు రాజేందర్ ,మంజుల, మండలంలోని అంగన్వాడి టీచర్స్ చంద్రకళ, స్వప్న, వనమాల ,నిర్మల, వివో ఏలు సుమతి , స్వరూప, స్వప్న, సమ్మయ్య, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

*గోరికోతపల్లి,ప్రభాతవార్త*

మండలంలోని బాలయ్యపల్లె గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో చిన్న గ్రామ పంచాయతీ అయిన బాలయ్యపల్లి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఉందని అందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. రూ. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనాన్ని



నిర్మిస్తున్నామని తెలిపారు. అడగకపోయినా తమ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు తొట్ల కుమార్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్, అనిల్, ఐలయ్య, శివకుమార్, వంగ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆటో యూనియన్ బంద్ విజయవంతం

*ప్రభాతవార్త, రేగొండ :*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆటో యూనియన్ బంద్ ఉమ్మడి రేగొండ మండలంలో విజయవంత మైంది. మండలంలోని శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బంధును చేపట్టారు. ఆటో కార్మికులంతా బందులో పాల్గొని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు సాంబయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీలను నెరవేర్చకపోవడంతో ఆటోడ్రైవర్ల జీవన మృతి ఆందోళనకరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హామీలను నెరవేర్చలేని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఉచితంగా ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికుల జీవనం గడవడం ఇబ్బందికరంగా మారిందని అన్నారు. కనీసం రోజుకు కుటుంబ గడిచే పరిస్థితి లేదని అన్నారు. ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షులు బొంగు బిక్షపతి, కోశాధికారి మార్క కమలాకర్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఆటో యూనియన్ బంద్ విజయవంతం

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆటో యూనియన్ బంద్ జిల్లా కేంద్రంలో విజయవంతమైంది. జిల్లా కేంద్రంలోని కాకతీయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బంధును చేపట్టారు. ఆటో కార్మికులంతా బందులో పాల్గొని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు బొడ్డుపేల్లి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీలను నెరవేర్చకపోవడంతో ఆటోడ్రైవర్ల జీవనము ఆందోళనకరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హామీలను నెరవేర్చలేని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఉచితంగా ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికుల జీవనం గడవడం ఇబ్బందికరంగా మారిందని అన్నారు. కనీసం రోజుకు కుటుంబ గడిచే పరిస్థితి లేదని అన్నారు. ఆటో కార్మికులు చాలామంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ,ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపా ధ్యక్షులు వంశీ, అంజన్న, రఘురాం, శ్రీనివాస్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి భూపాలపల్లి మహిళా విభాగం నూతన కమిటీ నియామకం

*కోల్ బెల్ట్, డిసెంబర్ 07, ప్రభాత వార్త*



సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి బ్రాంచి మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా సంపెల్లి రాజ్యలక్ష్మి నియమించినట్లు సెక్రటరీ జనక్ ప్రసాద్ వెల్లడించారు. భూపాలపల్లి బ్రాంచి సెక్రటరీగా పి శ్వేత , జాయింట్ సెక్రటరీగా రవళి, దాసరి సహజ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రావణిని నియమించినట్లు తెలిపారు. భూపాలపల్లి ఏరియా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా తనకు అవకాశం కల్పించిన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, కేంద్ర కమిటీ నాయకులకు, భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి తదితర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాజ్యలక్ష్మి తెలిపారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,డిసెంబర్7,(ప్రభాతవార్త): రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏజెన్సీ ప్రాంతంలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని గంధంపల్లి జెడ్పిఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా నియమించిన ప్రభుత్వ ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ పథకాలను అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని నూతన ప్రభుత్వం గాడిన పెడుతుందన్నారు. సన్నవడ్లు పండించే రైతుకు మద్దతు ధర ఇస్తూనే రూ.500బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇల్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో



భాగంగా నూతన గృహాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంధంపల్లి గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోయగూడెంలో నూతన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన మోకాళ్ల గణేష్ అనారోగ్యానికి గురికాగా వారిని పరామర్శించారు. కస్తూరినగరం గ్రామానికి చెందిన బాదావత్ మన్ని అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల మరణించిన కుక్కమూడి సురేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అతని మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. గంధంపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భుక్యా ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గంధంపల్లి గ్రామానికి చెందని యువకులు కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, ప్రభాకర్, భాస్కర్, బిక్షం, సర్కిల్ ఇన్స్‌పెక్టర్, సబ్ ఇన్స్‌పెక్టర్, తహశీల్దారు, ఎంపిడివో, ఎవో, ఎఈఓ, ఎంఈవో, నాయకులు సోమేష్, నాగేశ్వరరావు, సురేష్‌బాబు, వెంకటపతి, మోహన్, నాగరాజు, కృష్ణ, మంగిలాల్, వెంకటేశ్వర్లు, రాంబాబు, ఉపేందర్, రవి, సురేష్, బాలరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం



## యూత్ ట్రాన్స్‌ఫార్మింగ్ మిషన్ డెవలప్‌మెంట్ తరగతులు

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్7,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక గుమ్ముడూరు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్, యం.జె.పి. గురుకుల సంస్థ ఆధ్వర్యంలో యూత్ ట్రాన్స్‌ఫార్మింగ్ పేరుతో వర్కనాలిటి డెవలప్‌మెంట్ తరగతులు నిర్వహించారు. విద్యార్థుల్లో ఉండాల్సిన నైతిక విలువలు, జీవితంలో తల్లిదండ్రుల విలువ, ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరించి భవిష్యత్ మార్గనిర్దేశం చేస్తూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థానాలు అదిరోహించి సమాజ, దేశాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు శ్రావణ్ కుమార్, సంపత్, సైకాలజిస్ట్ మనోజ్‌కుమార్, ప్రిన్సిపల్ రాజేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మైత్రీ ట్రాన్స్ క్లీనిక్ ప్రారంభం

మహబూబాబాద్,డిసెంబర్7,(ప్రభాతవార్త):



జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్‌జెండర్ల కోసం ఏర్పాటు చేసిన మైత్రి క్లీనిక్‌ను శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గురువారం ట్రాన్స్‌జెండర్స్ మైత్రి క్లీనిక్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా క్లీనిక్‌లను ఏర్పాటు చేసిందని సూచించారు. అనంతరం మండలంలోని జమాండ్లపల్లి, నడివాడ అంగన్వాడి సెంటర్‌ను ప్రారంభించి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకట్, జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం జగదీశ్వర్, వైద్యులు, ట్రాన్‌జెండర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్7,(ప్రభాతవార్త): సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని టి.ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ.మురళీకృష్ణ అన్నారు. శనివారం జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో జరుగుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెల రోజుల్లో ఎస్.ఎస్.ఎ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా నేటి వరకు సమస్యను పరిష్కరించకపోవడం బాధాకరం అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సమస్యలను పరిష్కరిస్తున్న సిఎం మా సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. వారికి అండగా టిఎస్ యుటిఎఫ్ పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంటుందన్నారు.

## ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

బయ్యారం,డిసెంబర్7,(ప్రభాతవార్త):



ఇల్లందు బస్ డిపో నుండి మహబూబాబాద్ బస్ డిపోకు బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు బయ్యారం మండలం రామచంద్రాపురం గ్రామ ప్రజలు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఇల్లందు బస్ డిపో నుండి రొంపేడ్, రామగుండాలా, రామచంద్రాపురం, నారాయణపురం, కంబాలపల్లి, కొత్తూరు, బీమ్లతండా, కారుకొండ, బయ్యారంకు ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ఇల్లందు బస్ డిపో నుండి మహబూబాబాద్ జిల్లాకు బస్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మూల మధుకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సోమేష్, మంగిలాల్, స్వామి, తారాచంద్, జామ్ము, బిక్షపతి, కొమురయ్య, కోటి, రాము, జంపయ్య, రాజు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన రోడ్డు ఏర్పాటు చేయాలి

మరిపెడ,డిసెంబర్7,(ప్రభాతవార్త):



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని కూరగాయాల మార్కెట్, ఆడిటోరియం, సంత, సీతారాంపురం ఉప ఆరోగ్య కేంద్రం, తహశీల్దారు కార్యాలయం ఉన్నందున ఎస్.బి.ఐ బ్యాంకు నుండి నూతన రోడ్డు ఏర్పాటు చేయాలని వామపక్ష నాయకులైన సిపిఐ, సిపిఎం నాయకులు కోరారు. శనివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటి కేంద్రంలో ప్రధానమైన కార్యాలయాలు, సంత రోడ్డుకు ఒకే రోడ్డు ఉండడంతో రద్దీ ఎక్కువ ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. సాయంత్రం వేళలో ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, బడి పిల్లలు, ఎక్కువగా వస్తున్నందున అనేక ప్రమాదాలు జరిగాయని అన్నారు. అధికారులు పునరాలోచించి నూతన రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండగాని మధుసూదన్, ఎం.డి రషీద్, రాజశేఖర్, షరీఫ్, యాకయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి అభివృద్ధితో ముందు వరుసలో ఉండాలి

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మరిపెడ,డిసెంబర్7,(ప్రభాతవార్త):



డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటిల కంటే మరిపెడ మున్సిపాలిటిని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటిలో మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటిలను సకల సౌకర్యాలతో అన్ని హంగుల్లో అభివృద్ధి చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నారన్నారు. దానికి అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని తెలిపారు. మున్సిపాలిటి అభివృద్ధికి 25కోట్లతో సిసి రోడ్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మున్సిపాలిటిలో అక్రమ నిర్మాణాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, 15మంది వార్డు కౌన్సిలర్లు, 4గురు కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్,డిసెంబర్7,(ప్రభాతవార్త):



ఆత్మవిశ్వాసంతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. ఇటీవల గ్రూప్-4లో సెలెక్ట్ అయిన ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్స్ శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఒకసారి ఉద్యోగం వచ్చాక అంతటితో ఆగిపోకుండా దానికంటే ఉన్నతమైన ఉద్యోగం కోసం కృషిచేయాలన్నారు. పట్టుదల ఉంటె సాధించలేనిది ఏది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అనిల్, గ్రూప్-4లో సెలెక్ట్ అయిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఏ పోస్టులను నేరుగా భర్తీచేయాలి

నెల్లికుదురు,డిసెంబర్ 7, ప్రభాతవార్త



స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ)పోస్టులను డైరెక్టుగా(నేరుగా) భర్తీచేయాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పోతోపాటు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రాలను అందచేసినట్లు తెలంగాణ రాష్ట్ర బీఎడ్ నిరుద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు నలవది పాండు,ఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్‌కుమార్ తెలిపారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర బిఎడ్ నిరుద్యోగుల సంఘం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను 100%డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వార భర్తీచేయాలని,ఎస్జీటీ వారికి ఇస్తున్న 70% ప్రమోషన్ కోటాను రద్దుచేయాలని,ఉప ముఖ్యమంత్రి చెప్పిన 6వేల టీచర్ పోస్టులే కాకుండా,ఖాళీ ఐనా ఉపాధ్యాయ పోస్టులన్నింటిని భర్తి చేయాలనే డిమాండ్ మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు,డిఈఒలకు వినతి పత్రాలు అందచేస్తున్న క్రమంలో జిల్లాలో వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. చట్ల శ్రీనివాస్,ఐలేశ్వర్,ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలలో తెలంగాణ యువత రాణించాలి

**-డివైఎస్ఓ సత్యవతి**

నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త



జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలలో తెలంగాణ యువత రాణించాలి అని డివైఎస్ఓ సత్యవతి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సీఎం కప్ గ్రామీణ స్థాయి క్రీడోత్స వాలు శనివారం జెడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రారంభ సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సత్యవతి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిస్తాయని అన్నారు.శారీరక దారుఢ్యానికి ఆరోగ్యానికి మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయని వివరించారు.గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారికి అవకాశాన్ని కల్పించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ దినోత్స వాలను నిర్వహిస్తున్నదని అన్నారు.ఈ క్రీడోత్సవాలలో యువజనులు ఆసక్తి ఉన్న వారంతా పాల్గొని విజయవంతం చేయాలని సీఎం కప్పు స్ఫూర్తిని సార్థకత చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్ మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనే వారి ఆరోగ్యం ఆత్మవిశ్వాసం మెండుగా ఉంటుందని మన దేశ అంతర్జాతీయ స్థాయి ఒలంపిక్స్ లాంటి పోటీలలో మెరుగైన ఫలితాలను సాధించడానికి ఈ సీఎం కప్ దోహదపడుతుందని అన్నారు. ఎస్‌జిఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి సారంగపాణి, సీఎం కప్ మండల ఇన్చార్జ్ స్వామి, పంచాయతీ సెక్రెటరీ ఎం.శ్వేత, గుంటూరుపల్లి పంచాయతీ కార్యదర్శి అజయ్, ఫిజికల్ డైరెక్టర్స్ బి.రవీందర్, శ్రీలత, మహేష్, రవికుమార్, గురజాల గ్రామ యువజనులు, గ్రామ ప్రముఖులు ఎస్ నరసయ్య, జి రాజు, శ్రీను, వివిధ గ్రామాల క్రీడాకారులు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈ.చంద్రశేఖర్, ఏ చంద్రకళ, ఎంపీ రవికుమార్, బి రవీందర్, ఎం రాజేష్, సిహెచ్ సంతోష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త

విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ వినియోగదారులకు ఆదివారం అనగా 08.12.2024 రోజున చెల్పూర్ ట్రాన్స్కో 132/33కెవి సబ్ స్టేషన్లో మరమత్తులు చేపట్టినందున 33/11కెవి పరిధిలోని భూపాలపల్లి, జంగేడు, చెల్పూర్, గుడాడుపల్లి, పెద్దాపూర్, కొండాపూర్ సబ్ స్టేషన్ ప్రాంతాలలో ఆదివారం ఉదయం 8:00గంటల నుండి మధ్యాహ్నం 1:00గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని భూపాలపల్లి డివిజనల్ ఇంజనీర్ పాపిరెడ్డి తెలిపారు.

## సమాజ సేవకునికి అరుదైన గౌరవం

నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ గత 30 సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యపరుస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండి.సర్వర్‌అహ్మద్‌కు శ్రీరాముల శ్రీనివాస్ మెమోరియల్ అరుదైన అవార్డు దక్కింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండి సర్వర్‌అహ్మద్ గత 30 సంవత్సరాలుగా సమాజ సేవలో అనే కార్యక్రమాలు చేపట్టి కీర్తి శేషులు ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్, మెమోరియల్ అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ ఖమ్మం జిల్లా అశ్వరావుపేటలో ఎస్ఐగా విధులు నిర్వర్తించి ఉన్నతాధికారుల వేదింపులతో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ మహనీయుని జ్ఞాపకార్థంగా శ్రీరాముల శ్రీనివాస్ మెమోరియల్ అవార్డును ఎంపిక చేసిన వ్యక్తులకు అందజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టుసాంబయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు వక్తలు ముఖ్య అథిదులుగా పాల్గొనడంతో పాటు భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కీర్తించి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ పూనారు. అనంతరం సమాజ సేవే పరమావధిగా గత 30 సంవత్సరాలుగా సమాజంలో సేవలందిస్తున్న ఎండి.సర్వర్‌అహ్మద్‌కు శ్రీరాముల శ్రీనివాస్‌కు మెమోరియల్ అవార్డును అందజేయడంతో పాటు 10116 రూపాయల నగదు పారితోషకాన్ని అందించి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్అంబేద్కర్‌తో పాటు ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్‌కు ఘన నివాళి అర్పించి శ్రద్దాంజలి ఘటించారు. మాజీ ఎంపిపి బానోత్ సారంగపాణి మాట్లాడుతూ రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా సేవలందించిన మహనీయులను ఎప్పటికప్పుడు అందరం గుర్తించి వారికి సరైన గౌరవం ఇవ్వాలని ఆయన కోరారు. 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి సమాజ శ్రేయస్సు కోసం సేవలందించిన ఎండి.సర్వర్‌అహ్మద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, కొత్తపల్లి కోటిలింగాచారి, ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, అమరేందర్, ప్రజా సంఘాల నాయకులు పరికి కోర్నేల్, గూబ రాజు, బొట్ల నరేష్, కుమారస్వామి, కలం ఫౌండేషన్ కార్యదర్శి పెండ్యాల సలేందర్, రాజమౌళి, పులిరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన కొలుగూరు శ్రీను అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుని కుటుంబానికి రూపాయలు 50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో మాజీ జడ్పిటిసి జన్ను సారయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, మట్ట రాజు, ద్యాగల శివాజీ, దంజ్యానాయక్, మాదాసి సాంబయ్య, కోతి మమత, వేముల ఇంద్రదేవ్, శ్రీనివాస్‌రెడ్డి, రేవూరి వెంకటరెడ్డి, పెండ్లి వెంకటేశ్వర్లు, మట్ట రమేష్, నరేష్, బొమ్మినేని భరత్‌రెడ్డి, కొత్తకొండ రవివర్మ, తిరుపతి, కోరె రాజేష్, జంగిలి నగేష్, సుకినె నాగరాజు, బందారి ప్రకాష్, గన్న ప్రమోద్, వినోద్, ఇజ్జగిరి నరేష్, గోవిందు మురహరి, కూరతోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## బ్రాహ్మణ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

తొర్రూరు,డిసెంబర్ 7,ప్రభాతవార్త



ఈ నెల 29న హైద్రాబాద్ రవీంద్ర భారతిలో బ్రాహ్మణ అఫీసియల్స్ అండ్ ప్రొఫెషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించే బ్రాహ్మణ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బ్రాహ్మణ అఫీసియల్స్ అండ్ ప్రొఫెషన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.విజయమూరి సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ఈ నెల 29న బ్రాహ్మణ మహా సమ్మేళనానికి సంబంధించిన మన ప్రభుత్వం..మన ప్రగతి రా..కదిలిరా..బ్రాహ్మణ మహా సమ్మేళనం గోడ పత్రికను మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు తెలిపారు. బ్రాహ్మణ మహాసమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో బ్రాహ్మణులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపేందర్ శర్మ,పవన్ కుమార్,పోచంపెల్లి రమణరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను వెలుగులోకి తెవడానికే సిఎం కప్

ఇనుగుర్తి,డిసెంబర్ 7,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయి క్రీడాకారులను వెలుగులోకి తేవడానికే సిఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని ఇంచార్జ్ తహశీల్దార్ ఆకుల రవి అన్నారు.మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడాపోటీలకు ముఖ్య అతిధిగా హాజరై ఆటలను ప్రారంభించారు. అనంతరం జిపి కార్యదర్శి లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో ఎంఈఓ రూపారాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...ఇనుగుర్తి గ్రామం క్రీడలకు పుట్టిన ఇల్లని,జాతీయ స్థాయిలో క్రీడాకారులనే కాకుండా క్రీడల ద్వారా అనేక మందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు సాధించిన గ్రామం ఇనుగుర్తి గ్రామమన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ దీకొండ వెంకన్న,కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ రాము,మహేందర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ జయశ్రీ,ఎచ్ఎం రూపారాణి,ఎచ్ఎం వీరన్న,గంజి రాజేందర్‌రెడ్డి,మాజీ కోచ్ సట్ల బిక్షం,దార్ల రాంమూర్తి,చిన్నాల కట్టయ్య,బి చంద్రయ్య,గండు నాగయ్య,పిడి ప్రణయ్, మధు, ఐలయ్య, విద్యార్థినీ, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై చర్యలు తీసుకోవాలి

ఖానాపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ కులంపై ఇష్టానుసారంగా పిచ్చిపట్టినట్లు అనుచిత వాఖ్యలు చేసినందుకు ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఖానాపురం మండలం వెలమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఒక ప్రజాప్రతినిధి అయి ఉండి ఓ సామాజిక వర్గంపై ఇలా పిచ్చిపట్టినట్లు వాఖ్యలు చేయడాన్ని వెలమ కులస్తుల మనోభావాలను దెబ్బతీశారని ఇలాంటి పిచ్చికూతలు కూసినందుకు తగిన శాస్తి జరుగుతుందన్నారు. వీర్లపల్లి శంకర్ వెలమ కులస్తులందరికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఇతనిపై చట్టరీత్య చర్యలు తీసుకొని ఏ కులస్తులపై ఇలాంటి ఆరోపణలు చేయాలంటే భయపడేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర్‌రావు, రాజేశ్వర్‌రావు, సంపత్‌రావు, బాబురావు, హరీష్‌రావు, అనిల్‌రావు, సాగర్‌రావు, రాజేశ్వర్‌రావు, సంపత్‌రావు, మోహన్‌రావులు పాల్గొన్నారు.

# ఘనంగ బీ డీ శర్మ 09 వ వర్ధంతి

## ఆదివాసీ యువత ఉద్యమం లొ చేరండి

కొత్తగూడ డిసెంబర్ 7 ప్రభాతవార్త :

పేసా చట్టం" రూపకర్త ఆదివాసి హక్కుల కోసం పోరాడిన డా.బ్రహ్మదేవ్ శర్మ (బీడీ శర్మ) ఐఏఎస్ 09 వర్ధంతి కొత్తగూడ గ్రామపంచాయతీ లోని గాంధీనగర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్ మాట్లాడుతూ బి డి శర్మ 19 జూన్ 1931 సంవత్సరంలో ఉత్తర ప్రదేశ్ మురాదాబాద్ లో జన్మించాడు. 1956 సంవత్సరంలో బీడీ శర్మ ఐఏఎస్ గా ఎంపికయ్యారు. 1981 సంవత్సరంలో రాజీనామా చేసి 1991 సంవత్సరంలో పదవి విరమణ పొందారు. 1986 నుండి 1991 మధ్య కాలంలో షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగల చివరి కమిషనర్ గా పని చేశారన్నారు. బ్రహ్మదేవ్ శర్మ( బీడీ శర్మ గ సుప్రసిద్ధులు) ఒక 5,6 దశాబ్దాలపాటు ఈ దేశ పేద ప్రజల గురించి ముఖ్యంగా ఆదివాసుల కొరకు అహో రాత్రులు శ్రమించిన ఒక ఐఏఎస్ అధికారి. బస్తర్ కలెక్ట్ గా ఆయన చేసిన పనులను కథలు కథలుగా ప్రజలు ప్రాంతంలో చెబుతూ ఉంటే జానపద కథానాయకులు గుర్తుకొస్తారు.. ఈ విషయాన్ని గురించి క్యాబినెట్లో ప్రధాన మంత్రులకు వివరించేవారు. వాళ్లతో వాదించేవారు. జాతీయ అంతర్జాతీయ వేదికల మీద సవాల్ చేసేవారు. విస్తృతంగా దాని గురించి రాసేవారు. ఎప్పుడు గిరిజనులు, పేదలు, రైతుల సంక్షేమం గురించి ఆలోచించే శర్మ ఎస్టి కమిషన్ కమిషనర్ గా ఆయన ఇచ్చిన రిపోర్టు ఆదివాసులకు ఎంతో న్యాయం చేసిందని చెబుతారు. ఆయన డిసెంబర్ 7



2015 న మరణించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలు జీవోలను క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే సమాజం పట్ల జాతి పట్ల అవగాహన రావాలంటే ఆదివాసి యువత తుడుం దెబ్బలో చేరాలని అన్నారు. పేసా చట్టం నిబంధనలు పేసా (షెడ్యూల్ ప్రాంత పంచాయతీ రాజ్ విస్తరణ చట్టం)1996 ప్రకారం గ్రామ సభలతో పాటు ఇతర పంచాయతీరాజ్ స్థానిక పరిపాలన అధికారులు, సంస్కృతి సంప్రదాయాలు, మహిళా శిశు సంక్షేమ, చిన్న తరహా నీటి వనరులు, అటవీ ఉత్పత్తులు, మద్యపాన నిషేధం, ఆదివాసుల భూమి హక్కుల పరిరక్షణ, మరియు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ప్రణాళిక కు బి డి శర్మ గారు కృషిచేసి" పేసా చట్టం రావడానికి కృషి చేశారు. ఏజెన్సీలో 1960 వడ్డీ వ్యాపారం నిషేధం, వడ్డీ వ్యాపార నిబంధన 1960 ప్రకారం ఆదివాసులు అమాయకత్వాన్ని నిరక్షరశతను ఆసరాగ చేసుకొని వడ్డీ వ్యాపారస్తులు చేస్తున్నటువంటి మోసాలను కూడా అరికట్టడానికి బీడీ శర్మ గారు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్, తుడుం ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, సిద్దబోయిన లక్ష్మీనారాయణ డీలర్ ఆదివాసి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, పులి ప్రకాష్, మద్దెల నర్సయ్య, మల్లెల లక్ష్మయ్య, పాయం సూరయ్య, మద్దెల సారక్క, అరేం సంధ్య ఈవో అధ్యక్షురాలు, పాయం రమ తదితరులు పాల్గొన్నారు

## ఏటిఏ నూతన కమిటీ ఎన్ని క

గంగారం డిసెంబర్07ప్రభాతవార్త

ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం గంగారం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆట గంగారం మండల అధ్యక్షులుగా జజ్జరి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి పెనుక ప్రేమ్ సాగర్ ఉపాధ్యక్షులు చుంచ రమేష్ కోశాధికారి సోలం సంతోష్ కుమార్ కార్యదర్శులుగా గుమ్మడి వెంకటలక్ష్మి ధనసరి శాంత ముడిగ రమేష్ ముడిగ



సుధాకర్ లను ఎకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర అధ్యక్షులు సువర్ణపాక పాపారావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈసం సురేందర్రావు, వజ్జ వెంకటేశ్వర్లు మహబూబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి గుంట సూర్యనారాయణ, కోశాధికారి గట్టి శ్రీనివాస్ చీమల సైదులు తదితరులు పాల్గొన్నారు

## కేయూ ఇంటర్ యూనివర్శిటీ టెన్నిస్ మహిళా జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :



కర్ణాటక, బెంగూళూరు, మణి పాల్ యూనివర్శిటీలో డిసెం బరు 7నుంచి 9వ తేదీ మధ్య జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ టెన్నిస్ టీంను ఎంపిక చేసినట్లు క్రీడాకార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య తెలిపారు. క్రీడాకారులను కేయూ ఉపకులపతి ఆచార్య ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి అభినందించారు.

## ఫార్మసీ విభాగంలో శ్రీరమ్యకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :

కేయూ ఫార్మసీ విభాగ పరిశోధక విద్యార్థిని తోటకూర శ్రీ రమ్యకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డా.తోటకూరి శ్రీరమ్య "డిజైన్ సింథసీస్ అండ్ స్క్రీనింగ్ ఆఫ్ న్యూ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ ఫర్ న్యూరోడి జెనరేటీవ్ డిసార్డర్స్" అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య గాదె సమ్మయ్య పర్యవేక్షణలో పూర్తిచేశారు. వరంగల్‌కు చెందిన తోటకూర శ్రీరమ్య ప్రస్తుతం



కేర్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ తోటకూర శ్రీరమ్యను అభినందించారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్‌పరీక్షలలో 31మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :

శుక్రవారం జరిగిన విశ్వవిద్యాలయ డిగ్రీసెమిస్టర్ పరీక్షలలో కేయూ పరిధిలో మొత్తం 31మందిని మాల్ ప్రాక్టీసు కింద బుక్ అయినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.ఎం. తిరుమలదేవి ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఆదిలాబాద్ జిల్లా పరీక్షా కేంద్రాల్లో 26మంది, ఖమ్మం జిల్లాపరీక్షా కేంద్రాల్లో ముగ్గురు, వరంగల్‌జిల్లాపరీక్షా కేంద్రాల్లో ఇద్దరు ఉన్నట్లు వీరిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయన్నారు.

## సేవే లక్ష్యంసేవే మార్గం అందరికి ఆపద్బాంధవుడు

వేలేరు ప్రభాతవార్త :


కొందరి కోసం కాదు అందరి కోసంపనిచేస్తానువేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ ఈ రోజు మహమ్మద్ చెత్తాభి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన వేలేరు



మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ గారువేలేరు మండల కేంద్రంలోని 9వ వార్డుకు చెందిన"చెత్తాభి" గారు ఇటీవల మరణించగా ఆ యొక్క నిరుపేద కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసి ఈ రోజు చెత్తాభి బాధితకుటుంబానికి 50క్వీల రైస్ బ్యాగ్లు అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ గారు వారితోపాటు ఈ పరామర్శలో వేలేరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాక అధ్యక్షులు జుర్రు సంపత్, ఎస్సీ మండల2పదాన కార్యదర్శి అక్కల శంకర్, కనుకం(కొండి)రాజయ్య మండల యూత్ కాం2గెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్, మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, రఫీ, ఖాజా మోయిజ్, కూరపాటి శ్రీకాంత్, అంకుశావాలి, రజ్జవెల్లి, అజ్జుమియా, యాకుబ్ పాషా యువజన నాయకులు ముఖేష్, రాజేష్, శ్రీకాంత్, మైనార్టీ కుల సంఘ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు.

శాయంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ శివమార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం సుబ్రహ్మణ్య షష్టిని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్తా రాజ్ కుమార్ వేదమంత్రోచ్చారణ ల మధ్య నాగేంద్ర స్వామికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు సుబ్రహ్మణ్య షష్టి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.




## అధిక సాంద్రిత పత్తి సాగుపై శిక్షణ

కొత్తగూడ డిసెంబర్ 7 ప్రభాతవార్త



అధిక సాంద్రీత పత్తి సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం వారిచే శనివారం నిర్వహించారు. 120 మంది రైతులకు ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ప్రాంతీయ పరిశోధన నార్త, వరంగల్ పత్తి శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, కిషోర్ కుమార్ మాట్లాడుతూ పత్తి అధిక దిగుబడి పై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం వివిధ పంట పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఒక లక్ష నలభై వేలు ఆర్థిక సహాయం అందించిన తోటి ఉపాధ్యాయులు



కొత్తగూడ డిసెంబర్ 7 ప్రభాతవార్త

: ఇటీవల గంగారం మండలంలోని ఎంపీపీఎస్ పులసం వారి గుంపు పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు గత నెల 25వ తారీకు లారీ యాక్సిడెంట్లో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఉపేందర్రావు ఎన్నో కష్టాలను ఎదురొడ్డి 45 సంవత్సరాల వయస్సులో ప్రభుత్వ ఉద్యోగం మీద ఉన్న మక్కువతో 2024 డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సెలెక్ట్ అయ్యి ఒక నెల కాల వ్యవధిలోనే మరణించడం చాలా దురదృష్టకరమైన విషయం. గంగారం కొత్తగూడ మరియు గూడూరు మండలంలోని ఉపాధ్యాయులు, మరణించిన సంద్ర ఉపేందర్ రావు కుటుంబ సభ్యులకు నేడు ఒక లక్ష 40 వేల రూపాయలను తమ వంతుగా ఆర్థిక సహాయంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోమట్ల గూడెం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ స్వర్ణకుమారి మరియు ఉపాధ్యాయులు పెనుక వీరస్వామి, బత్తుల శ్రీనివాస్, సువర్ణపాక కృష్ణ, వాసం ప్రభాకర్, పూణేమ్ రామచందర్, ఈసం నరసింహారావు, నెల్లుట్ల భాస్కర్, కల్తీ ఎల్లయ్య, మల్లెల సాంబయ్య, బాబురావు, ఆదినారాయణ, సైదులు, ఆనందరావు , విజేందర్, వీరులాల్, నరసింహారావు రమేష్, శంకరయ్య పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు ఎండి అప్సర్

కొత్తగూడ డిసెంబర్ 7 ప్రభాతవార్త :

కొత్తగూడ, గంగారం మండలాల శ్రీ ముసలమ్మ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎండి అప్సర్ , ఉపాధ్యక్షులుగా కొట్టం సాంబ య్య, ప్రధాన కార్యదర్శిగా ముదురుకోళ్ల కిట్టు, సహాయ కార్యదర్శిగా ఎస్ డి కరీం, కోశాధికారిగా చుంచ నరేష్, కార్యవర్గ సభ్యులుగా పత్తిపాక వెంకన్న, ఇరుప నవీన్, బాలు, పొడి శెట్టి రాజు , ఎస్.కె ఇస్మాయిల్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు



## ప్రతిభను గుర్తించేందుకే క్రీడా పోటీలు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, డిసెంబరు7 ప్రభాతవార్త :




గ్రామీణస్థాయి క్రీడాకారులలో ఉండే ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడాపోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శనివారం నుంచి ప్రారంభమైన సీఎం కప్ పోటీల సందర్భంగా మున్సిపల్ పరిధిలో ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించిన పోటీలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటినుంచి మొదలైన సీఎం కప్ పోటీలలో నిర్వహించే అన్ని క్రీడల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చూపించి రాష్ట్రస్థాయికి చేరుకోవాలని అక్కడ కూడా వివిధ పోటీలలో గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. శనివారం నుంచి ఆదివారం వరకు గ్రామపంచాయతీల్లో, అలాగే ఈనెల 10వ తేదీనుంచి 12వరకు మండలాల్లో, 7వ తేదీనుంచి 9వ తేదీ వరకు మున్సిపాలిటీల్లో 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జిల్లాస్థాయిలో, చివరగా ఈనెల 27నుంచి జనవరి 2వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పోటీలలో రన్నింగన, లాంగ్‌జంప్, యోగా, ఫుట్‌బాల్, బాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, ఖోఖో, కబడ్డీ, స్విమ్మిర్, చెస్, జూడో మొదలగు క్రీడలను నిర్వహిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఈ పోటీలు మంచి అవకాశం అని, ఒకటో, రెండో క్రీడలకే పరిమితం కాకుండా ప్రతీ ఆటలలో పాల్గొని తమ ప్రతిభను చూపెట్టాలన్నారు. అలాగే పోటీల్లో పాల్గొనే ప్రతీ ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని, వివిధ సందర్భాలలో విద్యార్థులకు ఈ సర్టిఫికెట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగి మంచి పేరు తెచ్చుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఈ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను కలెక్టర్ పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించి కాసేపు వారి ఆటతీరును వీక్షించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రౌండ్‌ను ఎప్పటికప్పుడు చదునుచేయాలని, అలాగే మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, కమిషనర్ వెంకటేశ్వర్లు, డివైఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించాలి

### వెరిటాస్ సైనిక్ స్కూల్ ఇగ్నైట్ క్లబ్

### ఎక్స్ పో పాఠశాల డైరెక్టర్ శ్రీకర్

### విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగే

### దిశగా మార్గనిర్దేశికత్వం చేద్దాం.

ప్రభాతవార్త ములుగు జిల్లా :



వెరిటాస్ సైనిక్ స్కూల్లో సాటర్డే ఇగ్నైట్ క్లబ్ ఎక్స్‌పో, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహకులు విద్యార్థిని విద్యార్థు లలో సృజనాత్మకత వెలికి తీసే దిశగా విద్యార్థి స్థాయి నుంచి వారికి మంచి భవిష్యత్తుకి బాటలు వేస్తున్నారు. ప్రతి విద్యార్థిలో నిగూఢమైన సృజనాత్మకత ఉంటుందని, వాటిని వెలికి తీసి, వారిలో ఆత్మస్వర్థం పెంపొందించి వారి లక్ష్యాలను సులువుగా చేరుకునేలా మార్గ నిర్దేశికత్వం చేయడమే తమ లక్ష్యం అని, ప్రతి విద్యార్థి గొప్ప లక్ష్యాలతో ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప శిఖరాలకు ఎదగాలని పాఠశాల డైరెక్టర్ శ్రీకర్,ప్రిన్సిపాల్ వినోద్ బంగా విద్యార్థులకు సుంచించారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మక్కపల్లిలో గల వెరిటాస్ సైనిక్ స్కూల్లో సాటర్డే ఇగ్నైట్ క్లబ్ ఎక్స్‌పో, సైన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో దాదాపు 70 ప్రయోగాత్మక స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో గల పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఎగ్జిబిషన్‌ను సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం యొక్క ఆకర్షణలు గ్రామీణ సంస్కృతి నృత్య రీతులు,గ్లోబల్ వార్మింగ్, వ్యవసాయంలో బిందు సేద్యం అవగాహన,వ్యర్థ జలాల రీసైక్లింగ్, ఐదు తరాల కంప్యూటర్ విశ్లేషణ అందరిని ఆకర్శించాయి. అదేవిదంగా కంప్యూటర్ ప్రదర్శనతో తయారు చేయబడిన తోలుబొమ్మలు, పైన పేర్కొన్న కార్యకలాపాలు గణితం,ఇంగ్లీష్,హిందీ, తెలుగు భాషలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా విజయవంతం చేసేందుకు కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి అభినందనీయమని కొనియాడారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శ ర్మ

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త ప్రతినిధి :



ఐడిఓసి సమావేశపు హాలులో శనివారం ఇందిరమ్మ మొబైల్ యాప్ వినియోగం, సర్వే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎలాంటి. పొరపాటు కు తావు లేకుండా లబ్ధిదారుల వివరాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీవోలు, కార్యదర్శులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, ఆర్డిఓ మంగిలాల్ మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోమెటిక్ స్టాటర్లు తీయాలి.. కెపాసిటర్లు బిగించాలి

### -విద్యుత్‌శాఖ రైతు పొలంబాట

### -విద్యుత్ డిఈ విజయ్

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్7,ప్రభాతవార్త:



విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటి పరిధిలోని ఏటిగడ్డతండాలో శనివారం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ డిఈ విజయ్ మాట్లాడుతూ రైతులు విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు ముఖ్యంగా ఆటోమెటిక్ స్టాటర్‌లు పెట్టొదని వాటి వల్ల ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోయే ప్రమాధం ఉందని సూచించారు. రైతులు మీరు మీ బావి వద్ద ఉన్న మోటారుకు ఉన్న స్టార్టర్‌ను నొక్కి పొలాలు, తొటలను పండించుకోవాలని తెలిపారు. రైతులు తమ పొలాల్లో విద్యుత్ సమస్య వస్తే మీరు చేయకుండా దగ్గర్లోని విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అంతేగాకుండా ఎర్త్ పెట్టడం వలన మోటార్లు కాలకుండా ఉంటాయని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్‌ఫారం శక్తిసామర్థ్యాల మేరకే పనిచేస్తుందని, దాని వలన కలిగే ప్రమాధాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ముఖ్యంగా ఆటోమెటిక్ స్టాటర్లను తీసి కెపాసిటర్లను బిగించాలన్నారు. పొలాల్లో సర్వీస్‌వైర్లు, మెయిన్ లైన్ తెగిన వెంటనే సంబందిత అధికారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. లేదంటే ప్రమాధాలకు గురికావాల్సి వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రైతు విద్యుత్‌ను ఆదా చేసేవిధంగా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఈ సంగీత, సబ్ ఇంజనీర్ రామకృష్ణ, విద్యుత్‌శాఖ సిబ్బంది రాంబాబు, నర్సింహచారి, రామాచారి, శ్రీనివాసులు, సురేష్ రైతులు పాల్గొన్నారు.

### జాతీయ లోక్ అదాలత్‌లో

# పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేయాలి

### రాజీ మార్గమే రాజా మార్గం అనే

### నినాదాన్ని ప్రజల్లో నింపాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి

### నారాయణ బాబు

### పోలీసు అధికారులకు పలు

### సూచనలు చేసిన

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త ప్రతినిధి,





జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ పద్నాలుగవ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు గారు పోలీసు అధికారులకు సూచనలు చేశారు. పోలీసు అధికారులతో శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గారు మాట్లాడుతూ ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గౌరవనీయులు శ్రీ కే. జయరాం రెడ్డి గారు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎన్. రామచంద్రా రావు గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అఖిల గారు, అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ గారు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*ప్రభాతవార్త,రేగొండ :*



మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పసుల అశోక్ తండ్రి సమ్మయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ పరామర్శించారు. మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ దగ్గు సంధ్య వెంకటేశ్వర్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు బండి రమేష్ గౌడ్, నాయకులు బింగి బిక్షపతి, బొచ్చు పాని, ముద్దమల్ల సమ్మయ్య, చేలిక బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా చిట్యాల గ్రామస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు

*చిట్యాల, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*



చిట్యాల గ్రామస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు ఉత్సాహంగా శనివారం జరిగాయి. క్రీడలను మండల విద్యాధికారి కొడెపాక రఘుపతి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల గ్రామస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలలో 250 మంది క్రీడాకారులు వివిధ విభాగాలలో కబడ్డీ ,వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ జూనియర్ సీనియర్ కేటగిరీలో పాల్గొన్నారని తెలిపారు. క్రీడల వల్ల శారీరక ,మానసిక వికాసానికి దోహదపడతాయని , శరీర దారుఢ్యం అలబడుతుందని చెప్పారు. విజయవంతంగా జరగడానికి మండల ఎంపీడీవో జయశ్రీ , పంచాయతీ కార్యదర్శి రవికుమార్ మోలిక వసతులను సమకూర్చడం జరిగింద ని, పేర్కొ న్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించడం జరిగిందని చెప్పారు. ఈ క్రీడలలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీరామ రఘుపతి, ఫిజికల్ డైరెక్టర్ సూధం సాంబమూర్తి, చెట్టి భాస్కర్ పటేల్, ఉపాధ్యాయులు వెన్నెల, ఉమా, నీలిమ రెడ్డి ,బొమ్మ రాజమోళి, బుర్ర సదయ్య ,కుచనపల్లి శ్రీనివాస్, సరళ దేవి, ఉస్మానాలి, విజయలక్ష్మి, రామనారాయణ, మోనిక , క్రీడాకారు లు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

*భూపాలపల్లి రూరల్ , డిసెంబర్ 7, ప్రభాతవార్త :*



జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో పండుగ వాతావరణంలో సీఎం కప్ 20 24 క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించడం జరిగిందని జిల్లా యువజన మరియు క్రీడా అధికారి సిహెచ్ రఘు గారు తెలిపారు. జిల్లాలోని చెల్పూర్ పెద్దాపూర్ ఘనపూర్ గ్రామాలలో గ్రామస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఫిజికల్ డైరెక్టర్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు హెడ్మాస్టర్లు అనేకమంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయిలో పాల్గొంటారని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రఘు తెలిపారు.

## పూర్తి అయిన నాపాక ఆలయ భూముల సర్వే

*చిట్యాల, డిసెంబర్ 7 ప్రభాత వార్త :*

మండలం లోని నా పాక శ్రీ సర్వతోభద్ర ఆలయ భూముల సర్వే శనివారం పూర్తయింద ని ఆలయ కమిటీ చైర్మన్ యాదండ్ల రాజయ్య తెలిపారు. దేవాదాయ శాఖ ఉప కమిషనర్, సహాయ కమిషనర్ ఆదేశాల మేర కు సర్వే చేపట్టినట్లు చెప్పారు. ఆలయానికి సంబంధించిన సర్వేనెంబర్ 401 లోని 2 ఎకరా ల 18 గుంటల భూమిని సర్వే చేసి, హద్దురాల్లు ఏర్పాటుచేసి రంగులు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పరకాల డివిజన్ పరిశీల కురాలు నందనం కవిత, దేవాదాయ శాఖ సర్వేయర్ ప సునూరి అనిల్, అర్చకులు ప్రభాకర్, డైరెక్టర్లు ఎర్రయ్య, రాజయ్య, ఐలయ్య, కమల గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్టిలో కలిసేదాకా ప్రజల కోసమే

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**నిజాయితీగా ప్రజల కోసం సేవ చేస్తా**

*ప్రభాత ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి :*



నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొంది సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీఎస్సార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గణపురం మండలం గాంధీనగర్ గుట్ట ప్రాంతంలో గతంలో కొందరు లీజు పేరుతో ఆ భూములను కాజేయడానికి ప్రయత్నిస్తే, దాన్ని రద్దు చేస్తూ, రూ.3 కోట్లలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు దాదాపుగా 60 ఎకరాల భూముల్లో ఇంటి గ్రెటేడ్ గురుకుల విద్యాలయాల నిర్మాణ పనులు కూడా ప్రారంభించినట్లు తెలిపారు అదేవిధంగా భూపాలపల్లిలో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ఉన్న వంద పడకల ఆసుపత్రి ని. 200 పడకల స్థాయికి పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని, ప్రభుత్వ ఆసుపత్రిలో 209 నర్సింగ్ పోస్టులను భర్తీ చేయడం వల్ల పేదప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సిటీ స్కానింగ్మి యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు కొత్తగా ఏర్పాటైన టేకుమట్ల, కొత్తపెల్లి గోరి మండలాల్లో రూ.6 కోట్లతో తహసీల్దారు, ఎంపీడీ వో కార్యాలయాలకు నూతన భవనాల నిర్మాణ పనులను ప్రారంభించి నట్లు తెలిపారు. బుద్దారం నుంచి కొడవటంచ గ్రామానికి రూ.50 కోట్ల నిధులచే డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో ఎస్ఎఫ్ నిధులు రూ.10 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, కమ్యూనిటీ హాల్స్, మహిళా సమాఖ్య భవనాలు, తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆధ్యక్షుడు ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, బుర్ర కొమురయ్య,మధు, దేవన్, రాజేందర్, సాంబమూర్తి, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, శిరూప అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు వినతి

*కోల్ బెల్ట్, డిసెంబర్ 07, ప్రభాతవార్త*



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర కమిటీ నాయకులు మడికొండ స్వామి మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఇప్పటికే అనేక సంవత్సరాలుగా పోరాటాలు, సమ్మెలు నిర్వహించామని, గత ప్రభుత్వ కాలంలో ఒక్క పైసా వేతనం కాంట్రాక్ట్ కార్మికులకు పెంచలేదని ఆరోపించారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని, అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో అమలు చేస్తామని హామీ కూడా ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినప్పటికీ వేతనాలు పెంచ లేదని ఆరోపించారు. లాభాల్లో మాత్రం 5000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చి అల్ప సంతోషాన్ని మాత్రమే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో 20 సంవత్సరాల కు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్ సివిక్ , లోడింగ్ అన్లోడింగ్ నర్సరీ సులభ టాయిలెట్ లాంటి ఎన్నో విభాగాల కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాలు వర్తించడం లేదని వాపోయారు.. వారిని సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులుగా యాజమాన్యం గుర్తించడం లేదని, కనీస వేతనాలు, సీఎం పిఎఫ్ బోనస్ లాంటి కనీస హక్కులను సైతం అమలు చేయడం లేదని, ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకసార్లు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రభుత్వానికి, మంత్రు లకు, ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతి పత్రం ఇచ్చా మన్నారు. ఈ ధర్నాలో పాల్గొన్న నాయకులు నోముల బాబు ,భాస్కర్, రమేష్, సరళ, బిక్షపతి ,శంకర్ ,మొగిలి పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించండి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. ..**

*చిట్యాల, డిసెంబర్ 7, ప్రభాతవార్త :*



రాష్ట్రంలోని పేద, బడుగు బలహీన వర్గాల, మైనార్టీ ప్రజల అభివృద్ధి, సంక్షేమ కోసం పాటుపడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి వు తున్న సందర్భంగా ప్రజాపా లన విజయోత్సవ సభ నిర్వ హించారు. మహిళలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమా నులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనా లు, బతుకమ్మలతో స్వాగతించారు.కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు గూట్ల తిరు పతి అధ్యక్షతన జరిగిన సమా వేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, డి ఆర్ డిఎ పి డి, నరేష్, జాతీయ ఓబీసీ చైర్మన్ కత్తి వెం కటస్వామి, రాష్ట్ర నాయకులు కట్టంగూరి రాం నర్సింహారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార పరిధి గాజర్ల అశోక్ లు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా గెలిచి నేటికి ఏడాది గడిచిందని గుర్తు చేశారు. అప్పటినుండి ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కార మార్గాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల పైగా అప్పులకు గాను 7వేల కోట్లను వడ్డీగా చెల్లిస్తున్నామని అన్నారు. ఆర్థిక లోటును భరిస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం 6 గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం తెలిపారు. ఇచ్చిన ఆమె మేరకు రాష్ట్ర ప్రభు త్వం ఏర్పడిన మొదటి రోజే మహిళలకు ఉచిత బస్సులో ప్రయాణం కల్పించి, నష్టాలల్లో ఉన్న ఆర్టీసీకి సంస్థను సంవ త్స రానికి 400 కోట్లు చెల్లిస్తూ లాభాల బాటలో నడిపామని గుర్తు చేశారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ పథకాలకు వారి పేరుని అమలు అయ్యేటట్లుగా ప్రభుత్వం జీవో తెచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో కోటి మం ది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని రాజకీయంగా, ఆర్థికపరంగా ఎదగాడానికి వారికి సొంత సోలార్ పవర్ ప్లాంట్ లు నడిపించే ఒప్పందం చేస్తుందనీ పేర్కొన్నారు .రాబోయే రోజుల్లో ఇందిరమ్మ పథకం ద్వారా మహిళలకు పేరు మీ ద ఇల్లు కేటాయిస్తుందని నియోజకవర్గానికి 3500 ఇల్లు కట్టిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యతనిస్తుంద నీ చెప్పారు. భూపాలపల్లిలోని 100 పడకల ఆసుపత్రిలో 230 పోస్టులను భర్తీ చేసిందని త్వరలోనే చి ట్యాల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో జయశ్రీ, ఏపీవో మం జుల, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, మాజీ జడ్పీటీ సీలు ఓరం సమ్మయ్య, పులి తిరుపతిరెడ్డి, నాయకులు కామిడీ రత్నాకర్ రెడ్డి, అప్పం కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొముర య్య, మూ ల శంకర్ గౌడ్, చిలుకల రాజ కొమురయ్య, పుల్లూరి సతీష్, దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్, గుమ్మడి సత్యనారాయణ, చిలుముల రాజమోళి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, కొర్లపల్లి కుమార్, మండల యూత్ అధ్యక్షుడు అరకొండ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయ కులు మహిళలు పాల్గొన్నారు.